వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 90 విశాఖపట్నం, 13 జనవరి 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## జీవో నెంబర్ 1 పై స్టే : హైకోర్టు కీలక ఆదేశాలు

రాష్ట్రంలో కొంత కాలంగా రాజకీయ వివాదంగా మారిన జీవో నెంబర్ 1పై హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొన్న కందుకూరు, గుంటూరు సభల్లో తొక్కిసలాట కారణంగా 11 మంది మరణించారు. దీంతో, బహిరంగ సభల నిర్వహణపైన ఏపీ ప్రభుత్వం తాజా మార్గదర్శకాలతో జీవో జారీ చేసింది. జీవో నెంబర్ 1 పేరున రోడ్ల పైన బహిరంగ సభలను నిషేధించారు. ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే అనుమతితో సభల నిర్వహణకు వీలుగా జీవో జారీ చేసారు. దీని పైన ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఇదే అంశం పైన హైకోర్టులో పిల్ దాఖలైంది. దీనిని విచారించిన హైకోర్టు ఈ నెల 23వ తేదీ వరకు జీవో అమలు పైన స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

ఏపీలో జీవో నెంబర్ 1 - రాజకీయ వివాదం ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 1 పైన రాజకీయంగా ప్రభుత్వం పైన విమర్శలు వచ్చాయి. ప్రతిపక్షాలను అడ్డుకోవటం కోసమే ఈ జీవో తీసుకొచ్చారంటూ ఆరోపించారు. టీడీపీ అధినేత చంద్రబాబు కుప్పం పర్యటన సమయంలో ఈ జీవో కారణంగా చూపుతూ ముందుగా నిర్ణయించిన సభలకు అనుమతి నిరాకరించారు. దీని పైన చంద్రబాబు సీరియస్ అయ్యారు. తనను అడ్డుకున్న పోలీసుల పైన ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో బ్రిటిష్ చట్టాలకు అనుగుణంగా ఉందని..అసంబద్ధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు. దీంతో, పాదయాత్రగాగా కుప్పం గ్రామాల్లో పర్యటించారు. కుప్పంలో పోలీసులు చంద్రబాబు ను అడ్డుకోవటం పైన జనసేన అధినేత పవన్ కల్యాణ్ నేరుగా చంద్రబాబుకు ఇంటికి వెళ్లి సంఘీభావం ప్రకటించారు.

వెకేషన్ బెంచ్ లో విచారణ ఇద్దరు నేతలు జీవో నెంబర్ 1 ఉప సంహరించుకొనే వరకూ (మిగతా 2లో)

## యావత్ ప్రపంచం సంక్షోభంలోనే.. గ్లోబల్ సౌత్ సదస్సులో మోదీ




దిల్లీ: ప్రపంచం మొత్తం సంక్షోభంలో ఉందని.. ఈ అస్థిరత ఎంతకాలం ఉంటుందనే విషయం అంచనా వేయడం కష్టమేనని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆహారం, ఇంధనం, ఎరువుల ధరలు పెరగడంతోపాటు కొవిడ్ కారణంగా ఆర్థిక వ్యవస్థలపై పడిన ప్రభావం ఇంకా కొనసాగుతోందన్నారు. వాతావరణ మార్పుల కారణంగా సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాలపైనా ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. 'వాయిస్ ఆఫ్ ది గ్లోబల్ సౌత్ సమ్మిట్'ను వర్చువల్‌గా ప్రారంభించిన ఆయన.. 21వ శతాబ్దంలో ప్రపంచ వృద్ధి ఈ దేశాల నుంచే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



'కొత్త శక్తి, సరికొత్త ఆశలతో ఆరంభమైన ఈ నూతన సంవత్సరంలో మనం సమావేశమవుతున్నాం. యుద్ధం, సంఘర్షణ, ఉగ్రవాదం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను చూసిన ఓ ఇబ్బందికరమైన సంవత్సరాన్ని దాటి వచ్చాం. ఆహారం, ఇంధనం, ఎరువుల ధరలు పెరగడం, కొవిడ్ కారణంగా ఆర్థిక వ్యవస్థలపై పడిన ప్రభావం కొనసాగుతూనే ఉంది. వీటన్నింటినీ చూస్తుంటే ప్రపంచం సంక్షోభ స్థితిలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ అస్థిరత ఎంతకాలం ఉంటుందో అం చనా వేయడం కష్టం' అని గ్లోబల్ సౌత్ సదస్సు సభ్యదేశాల ప్రతినిధుల నుద్దేశిస్తూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో సవాళ్లను ఎదుర్కొంటూ ఆర్థిక వ్యవస్థలను గాడిలోకి తెచ్చే తేలికైన, సుస్థిర పరిష్కారాలను తక్షణమే గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.

'అంతర్జాతీయంగా ఎదురయ్యే సవాళ్లు మాత్రం ఈ దేశాలు సృష్టించినవి కావు. కానీ, వాటి ప్రభావం మనపైనే ఎక్కువ. అటువంటి పరిస్థితులు, వ్యవస్థలపై ఆధారపడే వలయం నుంచి బయటపడాల్సిన అవసరం ఉంది. మూడోవంతు జనాభా మన దేశాల్లోనే నివసిస్తోంది. మనందరి స్వరం ఒకేవిధంగా ఉండాలి. తద్వారా దశాబ్దాల నాటి పద్ధతుల్లో మార్పులు వస్తాయి. అభివృద్ధి (మిగతా 2లో)

## అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా ఏయూ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దడం జరుగుతోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఏయూ సెనేట్ మందిరంలో అమెరికా, స్విట్జర్లాండ్, జర్మనీ దేశ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ స్టార్టప్ రంగంలో ఏయూతో కలసి పనిచేయాలని ఆహ్వానించారు. ఇటీవల కాలంలో ఏయూలో అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. విభిన్న దేశాలకు చెందిన విద్యార్థులకు విద్యను అందించే కేంద్రంగా ఏయూ నిలుస్తోందన్నారు. జ్ఞానానికి కేంద్రంగా, ఆవిష్కరణలకు నిలయంగా ఏయూను తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్న విధానాన్ని వివరించారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధిని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆహ్వానించారు.విశాఖ నగరం, ప్రజలు ప్రశాంతతను, ప్రేమను కాంక్షించే స్వభావం కలిగిన ఉంటారన్నారు. ఏయూ ఖ్యాతిని స్వయంగా వీక్షించి విదేశాలలో ప్రచారం చేయాలని వీసీ సూచించారు. అనంతరం వీరు ఏయూలోని అంతర్జాతీయ విద్యార్థుల వసతిగృహాలను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు.

ఏయూ పాలక మండలి సభ్యులు పి.ఏసుపాదం మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికా, యూరప్ ఖండాలలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో (మిగతా 2లో)

## జీవీఎల్ గృహ ప్రాంగణంలో ఘనంగా సంక్రాంతి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు గృహ ప్రాంగణంలో గురువారం సాయంత్రం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది ఆయన అభిమానులు, బీజేపీ నాయకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జీవీఎల్ నరసింహారావు దంపతులు సంక్రాంతి పూజ నిర్వహించి అగ్ని రగిలించి అనంతరం భోగి మంటను వెలిగించారు. సుమారు నాలుగు కోలాట బృందాలు, తప్పెటగుళ్ళు, గంగిరెద్దులు అందరిని అలరించాయి. రాఘవేంద్ర స్వామి దేవాలయం ప్రధానార్చకులు రామశర్మ మకర సంక్రాంతి విశిష్టతను సూర్యుడి సంక్రమణ విశేషాలను ఆసక్తికరంగా వివరించారు.

విశాఖపట్నం భాజపా మాజీ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, బీజేపీ పార్టీ నగర అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి తదితర నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని సాంప్రదాయ కోలాట బృందాల నడుమ వారు కూడా కోలాటం ఆడి అందరినీ అలరించారు. జీవీఎల్ దంపతులు చేసిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## విశాఖలో ప్రతిష్టాత్మక సదస్సుల ఏర్పాట్లపై సీఎం జగన్ సమీక్ష



**తాడేపల్లి:** విశాఖపట్నంలో త్వరలో జరగనున్న జీ-20 వర్కింగ్ గ్రూపు సన్నాహక సమావేశం, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్-2023 ఏర్పాట్లపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.

**మార్చి 3-4 తేదీల్లో విశాఖలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు ఏర్పాట్లపై సీఎం సమీక్ష**

పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సదస్సు. 2014-2019 మధ్య రూ. 18.87 లక్షల కోట్లకు ఎంఓయూలు చేసుకుంటే వాస్తవానికి ఆ మధ్యకాలంలో ఏడాదికి పెట్టుబడులు సగటున రూ.11,994 కోట్లు వచ్చాయన్న అధికారులు. 2019-2022 మధ్య సగటున ఏడాదికి పెట్టుబడులు రూ. 15,693 కోట్లు వచ్చాయని వెల్లడి. 2019 జూన్ నుంచి ఇప్పటివరకూ రూ.1,81,821 కోట్ల పెట్టుబడులురాగా, 1,40,903 మందికి ఉద్యోగాలు వచ్చాయని వెల్లడి. వాస్తవిక పెట్టుబడులు లక్ష్యంగా సదస్సు ముందుకు సాగాలన్న సీఎం. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను సమగ్రంగా వివరించేలా కార్యక్రమం రూపొందించాలన్న సీఎం. కొత్త తరహా ఇంధనాల తయారీ సహా ప్రపంచ వ్యాప్తంగా కొత్త తరహా ఉత్పత్తుల తయారీకి ఏపీ వేదిక కావాలన్న సీఎం. దీనికి గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు ఊతం ఇవ్వాలన్న సీఎం. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు సందర్భంగా వివిధ దేశాల్లో రోడ్‌షోలు నిర్వహిస్తామన్న అధికారులు. విదేశాలకు వెళు తున్నప్పుడు అక్కడున్న పారిశ్రామిక వాడలను పరిశీలించాలన్న సీఎం. వాటి నిర్వహణపై అవగాహన పెంచుకోవాలన్న సీఎం. అలాగే ఆ దేశాల్లో ఎంఎస్ఎంఈలు నడుస్తున్న తీరుపై అధ్యయనం చేయాలన్న సీఎం. వాటి నిర్వహణా పద్ధతులను మన రాష్ట్రంలో అవలంబించడంపై దృష్టిపెట్టాలన్న సీఎం.

**విశాఖపట్నంలో జీ-20 సన్నాహక సదస్సు కోసం ఏర్పాట్లు తదితర అంశాలపైనా సీఎం సమీక్ష**

ప్రపంచదేశాల నుంచి హాజరు కానున్న 250 మంది ప్రతినిధులు. ఒక్కొక్క జీ-20 సభ్యదేశం నుంచి 6గురు చొప్పున హాజరు. అంతర్జాతీయ సంస్థల నుంచి నలుగురు చొప్పున హాజరు. కేంద్ర ప్రభుత్వం నుంచి మరో 100 మంది ప్రతినిధులు హాజరు. మార్చి 28-29 మధ్య ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూపు సమావేశం.

సమావేశం కోసం విశాఖపట్నం నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశం. అవసరమైన రోడ్లు, సుందరీకరణ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్న సీఎం. ప్రధాన జంక్షన్లు, బీచ్ రోడ్డులో సుందరీకరణ పనులు చేపట్టాలన్న సీఎం. ఒక్క ఈ సమావేశం సందర్భంగానే కాదు, అన్ని రోజుల్లోనూ ఇవి ఇలాగే ఉండేలా తగిన (మిగతా 2లో)

## జిల్లాలోని జూదం, కోడిపందాల స్థావరాలపై పటిష్ట నిఘా

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాల మేరకు జిల్లాలో కోడి పందేలు, జూదం ఇతర అసాంఘిక కార్యకలాపాల పట్ల జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేకంగా దృష్టి సాధించి దాడులు చేయాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గౌతమి శాలి మాట్లాడుతూ జిల్లాలో కోడిపందేలు, జూదం ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించామని, సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో ఏఏ ప్రదేశాలలో గతంలో కోడిపందాలు నిర్వహించారు. ప్రస్తుతం ఏ ప్రదేశాలలో నిర్వహించుటకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి దాడులు చేస్తున్నామన్నారు. కోడిపందాలు జరిగే అవకాశం వున్న స్థావరాలపై నిరంతరం నిఘా ఉంచామన్నారు. గతంలో కోడిపందాలు ఆడుతూ పట్టుబడిన వారిని మరలా కోడి పందేలలో పాల్గొనకుండా బైండోవర్ లు



చేయాలన్నారు. వారిపై నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు.

పండుగలు సందర్భంగా జిల్లాలో ఎవరైనా కోడిపందేలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా బైండోవర్ చేసిన తర్వాత కూడా తీరు మార్చుకోకపోతే అలాంటి వారిని న్యాయస్థానం ఎదుట హాజరు పరిచి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

సంక్రాంతి పండుగ సమయంలో ప్రజలందరూ సాంప్రదాయ క్రీడలను వదిలి అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యక్రమాలైన జూదం, కోడి పందేలు వంటి వాటిలో పాల్గొని వారి విలువైన ధనాన్ని పోగొట్టుకొని ఆర్థికంగా నష్టపోతున్నారని, వీటి కారణంగా కుటుంబాలలో వివాదాలు తలెత్తి కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. పండుగల సమయంలో గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరు సాంప్రదాయ క్రీడలలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

జిల్లాలో కోడిపందేలు, జూదం ఇతర అసాంఘిక కార్యకలాపాలను నివారించడానికి పోలీసు శాఖ విశేషంగా కృషి చేస్తుందని, దీనికి ప్రజల నుండి కూడా సహాయ సహకారాలు ఎంతో అవసరమని, జిల్లాలో ఎక్కడైనా, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటున్నారన్న (మిగతా 2లో)

## రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల ఆందోళన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా గురువారం ఉదయం బీజేపీ నగర శాఖ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బీజేపీ శ్రేణులు ఆందోళన నిర్వహించాయి. అనంతరం రాజ్య సభ సభ్యులు జీవీఎల్ నరసింహా రావు, బీజేపీ విశాఖ పట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎం రవీంద్ర , జిల్లా జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ గారికి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా రాజ్య సభ సభ్యులు జీవీఎల్ నరసింహా రావు మాట్లాడుతూ, టీటీడీ వసతి గదుల అద్దె పెంపు వలన సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అలాగే, శ్రీ శైలం దేవస్థానం లో జరిగిన అవకతవకల పై ప్రభుత్వం విచారణ జరపాలని కోరారు. అంతకు ముందు ఆయన మీడియా తో మాట్లాడుతూ, తిరుమల కొండ పైన సామాన్య భక్తులు విడిది చేసే నారాయణం లో గదుల అద్దె లను రూ.150 నుంచి ఏకంగా రూ.1500 కి, రూ.750 గదుల అద్దెలను రూ.2.200 కి పెంచడం దారుణ మన్నా రు. ప్రభుత్వ తీరు హిందూ ధర్మం పైన వేటు వేసేలా అనుమానాలు వ్యక్తం అవుతున్నా యని అన్నారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అన్ని జిల్లాల్లోనూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. అన్య మతస్తుల నుంచి ఏ ఆదాయం రాకున్నా సరే ప్రభుత్వం పాస్టర్లు, ఇమామ్ లకు ఆర్థిక సాయం చేస్తుందన్నారు. టీటీడీ అద్దెలు తగ్గించ క పోతే రాష్ట్రంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

యువ మో రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, తిరుమల వెయ్యి కాళ్ళ మండపం కూల్చివేసిన తరువాత చంద్ర బాబు కి ఏ గతి పట్టింది గుర్తు చేసుకోవాలి అన్నారు. అలాగే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా తిరుమల ను చిన్న చూపు చూసి ఏ మయి పోయారో అందరి కీ తెలుసు అన్నారు. సీఎం జగన్ కూడా అదే దారిలో పయనిస్తున్నారు అని అన్నారు.

బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం రవీంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వం పెంచిన అద్దెలు (మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### జీవో నెంబర్ 1 పై స్టే : హైకోర్టు కీలక ఆదేశాలు

పోరాటం చేయాలని నిర్ణయించారు. మిగిలిన పార్టీలను కలుపుకొని వెళ్లాలని డిసైడ్ అయ్యారు. అయితే, ప్రభుత్వం మాత్రం ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే ఉద్దేశంతో జారీ చేసిన ఉత్తర్వులుగా పేర్కొంది. వైసీపీతో సహా ప్రతీ రాజకీయ పార్టీకి వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ జీవో పైన హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. కోర్టులో ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ శ్రీరాం కీలక అంశాలను కోర్టుకు నివేదించారు. కోర్టులో పిల్ దాఖలైన అంశం పైన తమకు సమాచారం లేదని వెల్లడించారు. వెకేషన్ బెంచ్ కు విధానపరమైన నిర్ణయాలను విచారించే అవకాశం ఉండదని అభిప్రాయపడ్డారు. నిబంధల ప్రకారం రోస్టర్ కు అవకాశం లేదని తన అభిప్రాయంగా వెల్లడించారు.

జీవో పై స్టే - ప్రభుత్వానికి ఆదేశం దీంతో, వెకేషన్ సమయంలో రాజకీయంగా ప్రయోజనాల కోసం దురద్దేశ పూర్వకంగా చేసిన ప్రయత్నంగా పేర్కొన్నారు. దీని పైన న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. వాదనలు విన్న తరువాత జీవో నెంబర్ 1 ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసారు. ఈ నెల 23వ తేదీ వరకు జీవో నెంబర్ 1 పైన స్టే విధించారు. ఈ నెల 20వ తేదీ లోగా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇప్పుడు ప్రభుత్వం 23వ తేదీ తరువాత కోర్టు ప్రొసీడింగ్స్ వరకు వేచి చూస్తుందా..లేక తాజా ఉత్తర్వుల పైన అప్పీల్ కు వెళ్తుందా అనేది చూడాలి. ప్రస్తుతం కోర్టుకు సంక్రాంతి సెలవులు ఉండటంతో, ప్రభుత్వం వేయనున్న అడుగు ఆసక్తి కరంగా మారుతోంది.

### అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా ఏయూ

అనుసంధానం చేసే దిశగా ప్రయత్నిస్తామన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల అసోసియేట్ డీన్ ఆచార్య శ్రీనివాస్, చీఫ్ వార్డెన్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, డాక్టర్ రాజమాణిక్యం, డాక్టర్ కె.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విదేశీ ప్రతినిధులు ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డిని సత్కరించారు. ఏయూ తరపున పాలక మండలి సభ్యులు యేసుపాదంను సత్కరించారు.

### యావత్ ప్రపంచం సంక్షోభంలోనే.. గ్లోబల్ సౌత్ సదస్సులో మోదీ

చెందుతోన్న క్రమాన్ని మార్చేందుకు మనం ప్రయత్నించాలి. 21వ శతాబ్దంలో ప్రపంచ వృద్ధి దక్షిణాది దేశాల నుంచే వస్తుంది' అని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాకు చెందిన దేశాలు 'గ్లోబల్ సౌత్ కూటమి'లో సభ్యదేశాలుగా ఉన్న విషయం తెలిసిందే. సాధారణంగా అభివృద్ధి చెందుతున్న, అల్పాదాయ, ఆర్థికంగా,సాంకేతికంగా వెనుకబడిన దేశాలను గ్లోబల్ సౌత్‌గా అభివర్ణిస్తారు.

### విశాఖలో ప్రతిష్టాత్మక సదస్సుల ఏర్పాట్లపై సీఎం జగన్ సమీక్ష

కార్యాచరణ చేయాలన్న సీఎం. ఆతిథ్యం, రవాణా తదితర ఏర్పాట్లల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్న సీఎం. ఏర్పాట్లుకు సంబంధించి కమిటీలు ఏర్పాటు చేయాలన్న సీఎం. ఈ సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులకు సౌలభ్యంగా ఉండేందుకు ఒక మొబైల్ యాప్‌ను రూపొందిస్తున్నట్టు తెలిపిన అధికారులు. ప్రతినిధులు పర్యాటక ప్రదేశాల సందర్శన సమయంలో ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు బాగా ఉండేలా చూసుకోవాలన్న సీఎం. ఆయా పర్యాటక ప్రదేశాల వద్ద ఆహ్లాదకర పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం. ప్రతినిధులకు భద్రత విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్న సీఎం. పెట్టబడులకు ఏపీలో ఉన్న అవకాశాలపై ప్రతినిధులను ఆకట్టుకునేలా కార్యక్రమాలు ఉండాలన్న సీఎం.

ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి(గిరిజన సంక్షేమశాఖ) పీడిక రాజన్నదొర, ఉపముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, హోంశాఖ మంత్రి తానేటి వనిత, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రవాణాశాఖమంత్రి పినిపే విశ్వరూప్, రహదారులు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రామలింగేశ్వరరావు(రాజా), బీసీ సంక్షేమం, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, సీఎస్ డాక్టర్ కే ఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కే వీ రాజేంద్రనాథ్ రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ రజత్‌భార్గవ, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, ఐ అండ్ పీఆర్ కమిషనర్ టి విజయ్‌కుమార్ రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె శ్యామలరావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, పరిశ్రమలశాఖ డైరెక్టర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో పాటు విశాఖ జిల్లా అధికారులు హాజరయ్యారు.

### జిల్లాలోని జూదం, కోడిపందాల స్థావరాలపై పటిష్ట నిఘా

సమాచారం తెలిసిన యెడల వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు లేదా డయల్ 100 కు మరియు పోలీస్ వాట్సప్ నెంబర్ 93469 12724 కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు

### రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల ఆందోళన

వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ మతి సుహాసిని ఆనంద్ మాట్లాడుతూ, మధ్య తరగతి ప్రజలు భక్తిని కూడా వ్యాపార మయం చేస్తూ, ప్రభుత్వం కు సంస్కారం బయట పెట్టుకుందన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపా ద్యక్షులు శ్రీ పి.విష్ణు కుమార్ రాజు, బీజేపీ దక్షిణ నియోజకవర్గ ఇంఛార్జి శ్రీ రామ్ కుమార్, ఎస్సీ మో ర్చ జిల్లా అధ్యక్షులు సంజీవరావు, గాజువాక ఇంఛార్జి కరణం రెడ్డి నరసింగ రావు, మహిళ మో ర్చ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షు రాలు లలిత, నగర ఉపా ధ్యక్షులు సీ హెచ్. రాంబాబు, మైనారిటీ మోర్చ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు సీ హెచ్. రాజబాబు, నగర ఉపాధ్యక్షులు టీ.భారతి, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోర్ట్‌ను సందర్శించిన ప్రొబేషనరీ ఐఆర్ఎస్‌లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా, 25 మంది ఐఆర్ఎస్ ప్రొబేషనరీ అధికారులు గురువారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీని సందర్శించి పోర్టు కార్యకలాపాలను అర్థం చేసుకున్నారు.

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఛైర్మన్ కె. రామమోహనరావు, ఐఏఎస్, ట్రైనీ ఐఆర్ఎస్ అధికారులను వీపీఏకి స్వాగతించారు మరియు వారితో సంభాషించారు మరియు వారి విద్యా నేపథ్యం, సివిల్ సర్వీసెస్‌ను కెరీర్‌గా ఎంచుకోవడం వెనుక వారి ప్రేరణ మరియు సివిల్ సర్వీసెస్ కోసం వారి ప్రిపరేషన్ సరళి గురించి అడిగి తెలుసుకున్నారు.

వీపీఏ మరియు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ, ఆధునికీకరణ మరియు యాంత్రీకరణ, కవర్ స్టోరేజీ సౌకర్యాలు, సౌర విద్యుత్తు, పారిశ్రామిక అవసరాల కోసం మురుగునీటి శుద్ధి కర్మాగారం, పెట్టుబడి సామర్థ్యం మరియు విశాఖపట్నం ఓడరేవులో దిగుమతులు మరియు ఎగుమతుల మెరుగుదలలను అన్వేషించే అవకాశాల జోన్ గురించి ఛైర్మన్ వివరించారు. ఛైర్మన్/వీపీఏ సుపరిపాలన/పరిపాలన మరియు పోర్ట్ వృద్ధికి దోహదపడే అంశాలను కొనసాగించడంలో వారితో తన అభిప్రాయాలను పంచుకున్నారు.

ట్రైనీ ఐఆర్ఎస్ అధికారులు పోర్ట్ కార్యకలాపాలకు సంబంధించి కొన్ని ప్రశ్నలను లేవనెత్తారు, వాటి కోసం ఛైర్మన్ వారికి స్పష్టంగా వివరించారు. దుర్గేష్ కుమార్ దూబే, ఐఆర్‌టీఎస్, డిప్యూటీ ఛైర్మన్, హెచ్‌ఓడిలు మరియు డిప్యూటీ హెచ్‌ఓడిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి హర్యానాలో ఆరుగురు మృతి



హర్యానాలో ఘోరం జరిగింది. పానిపట్ జిల్లాలో గురువారం ఉదయం సిలిండర్ పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఉదయం వంట చేస్తుండగా సిలిండర్ లీక్ అయ్యి పేలినట్లు తెలుస్తోంది. గది తలుపులు తెరుచుకోకపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు సజీవ దహనమయ్యారు. పానిపట్‌లో సిలిండర్ పేలి ఆరుగురు మృతి చెందడం ఆ ప్రాంతంలో కలకలం సృష్టించింది. మృతుడు పానిపట్ తహసీల్ క్యాంపు ప్రాంతంలో అద్దెకు ఉంటున్నట్లు తెలిసింది.

మృతులను అబ్దుల్? కరీమ్?(50), అఫ్రోజా(46), ఇష్రత్ ఖటుమ్(17), రేష్మా(16), అబ్దుల్ షకూర్(10), అఫాన్?(7)గా పోలీసులు గుర్తించారు. కాగా, వీరంతా బంగాల్?కు చెందిన ఉత్తర దినాజ్?పుర్? వాసులని పోలీసులు తెలిపారు. అయితే ఉదయం వంట వండుతున్నప్పుడు గ్యాస్? లీకై ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా గుర్తించారు.

సిలిండర్‌కు ఎలా మంటలు అంటుకున్నది ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు ప్రారంభించారు. అంతకు ముందు ఆదివారం మధ్యప్రదేశ్‌లోని సత్నాలో సిలిండర్ పేలుడు జరిగింది. ఆదివారం ఉదయం ఓ రెస్టారెంట్‌లో ఉంచిన గ్యాస్ సిలిండర్‌లో మంటలు చెలరేగడంతో భారీ పేలుడు సంభవించింది.

## వీసా కోసం వెళితే కోరిక తీర్చమన్నారు.. పాక్ ఎంబసీలో దారుణం

అమృత్‌సర్: ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ అధికారులపై పంజాబ్‌కు చెందిన ఓ మహిళ సంచలన ఆరోపణలు చేశారు. వీసా కోసం వెళ్తే అక్కడి సిబ్బంది తనతో అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. అంతేగాక, భారత్‌కు వ్యతిరేకంగా పనిచేయాలని తనకు డబ్బు ఆశ చూపారని పేర్కొన్నారు. దీనిపై పాక్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖ రాశారు. పంజాబ్‌లోని ఓ యూనివర్శిటీలో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఓ మహిళ 2021లో పాకిస్థాన్‌లోని ఓ కాలేజీలో లెక్చర్ ఇవ్వడానికి వెళ్లేందుకు వీసా కోసం ప్రయత్నించారు. ఇందుకోసం దిల్లీలోని పాక్ హైకమిషన్‌లో వీసా ఇంటర్వ్యూ కోసం ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ బుక్ చేశారు. ఆ తర్వాత ఇంటర్వ్యూ కోసం అక్కడకు వెళ్తే సిబ్బంది తనను అసభ్యకర ప్రశ్నలతో ఇబ్బంది పెట్టారని ఆ మహిళ ఆరోపించారు. ఇంటర్వ్యూలో భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయాలని, అందుకు తగినంత డబ్బులు ఇస్తామంటూ ఆశజూపారని ఆ మహిళ పేర్కొన్నారు. ఇందుకు తాను అంగీకరించకపోవడంతో వీసా మంజూరు చేసేందుకు నిరాకరించారని తెలిపారు. దీంతో తాను ఎంబసీ నుంచి బయటకు వెళ్లిపోతుండగా ఓ అధికారి తన వద్దకు వచ్చి సాయం పేరుతో అసభ్యంగా ప్రవర్తించారని వాపోయారు. "మీరు పెళ్లి ఎందుకు చేసుకోలేదు? ఒంటరిగా ఎలా ఉండగలుగుతున్నారు?" అంటూ ద్వంద్వార్థాలతో ప్రశ్నించారని ఆమె వాపోయారు. వీసా కావాలంటే లైంగిక కోరికలు తీర్చాలంటూ తనపై ఒత్తిడి తీసుకొచ్చారని ఆరోపించారు. దీనిపై పాకిస్థాన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశానని, పాక్ విదేశాంగ మంత్రికి లేఖ కూడా రాశానని ఆమె తెలిపారు. అయినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో తాజాగా ఆమె భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు లేఖ రాశారు. తనకు న్యాయం చేయాలని ఆమె కేంద్రమంత్రిని కోరారు. అయితే ఆ మహిళ ఆరోపణలపై పాక్ హైకమిషన్ ఇంకా స్పందించలేదు.

## 120 మందిపై అత్యాచారం.. 'జిలేబీ బాబా'కు 14ఏళ్లు జైలు

చండీగఢ్: ఆధ్యాత్మిక ముసుగులో అకృత్యాలకు పాల్పడిన ఓ దొంగ బాబా పాపం పండింది. మహిమల పేరిట మహిళల్ని తన దగ్గరకు వచ్చేలా చేసి వారిపై దురాగతాలకు పాల్పడిన 'జిలేబీ బాబా'కు న్యాయస్థానం 14ఏళ్ల కారాగార శిక్ష విధించింది. 120 మంది మహిళలపై అత్యాచారం చేసి, వీడియో తీసి డబ్బుల కోసం వారిని బ్లాక్‌మెయిల్ చేసిన కేసులో ఫతేహాబాద్ జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు అతడిని దోషిగా తేల్చింది. 'జిలేబీ బాబా'కు కోర్టు జైలు శిక్షతో పాటు రూ.35వేలు జరిమానా విధించింది.

జిలేబీ బాబా(63) అసలు పేరు అమర్‌వీర్. ఇది కాకుండా అతడికి అమర్‌పురి, బిల్లూరామ్ అని కూడా పేర్లు ఉన్నాయి. హరియాణాలోని ఫతేహాబాద్ జిల్లా తోహనా పట్టణంలో ఉంటోన్న 'జిలేబీ'.. తొలుత పంజాబ్‌లోని మాన్సా జిల్లా నుంచి 18ఏళ్ల వయసులోనే ఫతేహాబాద్‌కు వలస వచ్చాడు. అక్కడే జిలేబీలు విక్రయించడం ద్వారా అతడికి ఆ పేరు స్థిరపడింది. తనకు తాంత్రిక విద్యలు తెలుసని.. వాటితో దెయ్యాల నుంచి ఉపశమనం కలిగిస్తానంటూ ప్రజల్ని నమ్మించేవాడట. అతడి భక్తుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్టు సమాచారం. మహిళల్లో తనపట్ల ఉన్న విశ్వాసాన్ని అలుసుగా తీసుకున్న 'జిలేబీ బాబా' తన వద్దకు వచ్చే అమాయక మహిళలకు మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేయడంతో పాటు, ఆ వికృత చేష్టల్ని వీడియో తీసేవాడు. తాను డిమాండ్ చేసిన డబ్బులు ఇవ్వకపోతే ఆ వీడియోలను బయటపెడతానని బ్లాక్ మెయిల్ చేసేవాడనే ఆరోపణలు ఉన్నాయి.

ఇంట్లో మత్తు పదార్థాలు, వీసీఆర్, బూడిద

2018లో ఓ ఆలయంలో తనపై అత్యాచారం చేశాడంటూ అతడి పరిచయస్థుల్లో ఒకరి భార్య ఆరోపించడంతో బాబాపై తొలి కేసు వెలుగులోకి వచ్చింది. అప్పట్లోనే విచారణ ప్రారంభం కాగా.. ఆ తర్వాత కొన్ని కేసులు రావడంతో ఎట్టకేలకు ఈ నెల ఆరంభంలో న్యాయస్థానం అతడిని దోషిగా తేల్చడంతో శిక్ష పడింది. ఈ ఘటనపై పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. జిలేబీ బాబా మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వీడియో తమకు మొబైల్ ఫోన్‌లో లభించినట్టు తెలిపారు. అనంతరం మహిళలపై అకృత్యాలకు సంబంధించిన 120 వీడియోలను గుర్తించినట్టు చెప్పారు. అతడి ఇంట్లో సోదాలు చేయగా.. కొన్ని మత్తు మాత్రలతో పాటు వీసీఆర్‌త పాటు మహిళలకు మంత్ర చికిత్స అందించే సాకుతో వారిని మోసగించేందుకు ఉపయోగించే బూడిద వంటి పదార్థాలను గుర్తించినట్టు తెలిపారు. తన వద్దకు వచ్చిన మహిళలకు మత్తు మందు ఇచ్చి వారిపై అత్యాచారం చేసి ఆ వికృత చేష్టల్ని మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసేవాడని గుర్తించినట్టు పోలీసులు పేర్కొన్నారు.

## ధర్మానకు నాదేండ్ల సూటి ప్రశ్న: అప్పుడేమయ్యారు ?

అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటిస్తే ఉత్తరాంధ్రను ప్రత్యేక రాష్ట్రం చేయాలంటూ వైసీపీ మంత్రి ధర్మాన ప్రసాదరావు చేసిన డిమాండ్ పై జనసేన పీఏసీ సభ్యుడు నాదెండ్ల మనోహర్ ఇవాళ కౌంటర్ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరుగుతున్న జనసేన యువశక్తి సభలో మాట్లాడిన నాదెండ్ల.. ధర్మాన వ్యాఖ్యల్ని ప్రస్తావించారు.

ఉత్తరాంధ్రకు రాజధాని కావాలని, ప్రత్యేక రాష్ట్రం కావాలని స్థానిక మంత్రి అడుగుతున్నారని, కానీ 20, 30 ఏళ్లుగా రాజకీయాలు చేస్తూ, గొప్ప గొప్పశాఖలకు మంత్రులుగా ఉన్న ఆయన ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏం చేశారని నాదెండ్ల ప్రశ్నించారు. ఉత్తరాంధ్రను వారు అప్పుడు అభివృద్ధి చేసి ఉంటే ఇప్పుడు ఈ డిమాండ్లు చేయాల్సిన అవసరం వచ్చేది కాదన్నారు. ఉత్తరాంధ్రలో ఇప్పటికీ వైసీపీ సర్కార్ సంక్షేమం, రాజధాని పేరుతో మోసం చేస్తోందని నాదెండ్ల విమర్శించారు. ఈ సందర్భంగా వివిధ పథకాల పేరుతో వైసీపీ చేస్తున్న మోసాన్ని ఆయన వివరించారు.

వైసీపీ మత్స్యకార భరోసా పేరుతో మోసం చేస్తోందని, వైసీపీ జెండా మోసినోళ్లకే ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ఏ గ్రామానికెళ్లినా మత్స్యకార భరోసా కింద కేవలం 30 శాతం మందికే ఇచ్చారన్నారు. తాడేపల్లిలో కూర్చుని రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమం జరిగిపోతుందంటున్నారని, జాబ్ క్యాలెండర్ ఏదీ అని అడిగారు. ఎక్కడైనా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందా అని నిలదీశారు. ఉత్తరాంధ్రను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటున్న వారు.. జగనన్న కాలనీల్లో చేసిన మోసాన్ని జనసేన పార్టీ బయటపెట్టిన విషయాన్ని నాదెండ్ల గుర్తుచేశారు.

### పంచాంగం

శుక్రవారం 13-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
పుష్య మాసం

తిథి : బ. షష్ఠి ప. 02.00
నక్షత్రం : ఉత్తర ప. 01.11
వర్జ్యం : రా. 09.58 ల 11.38 వ



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607


## ఏకాగ్రతతో విద్యను అభ్యసించండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసిస్తే ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించవచ్చని ఏం ఏ ఎల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ విల్లూరి అప్పలస్వామి నాయుడు అన్నారు. గురువారం ఎక్కడ వివేకానంద స్వామి జయంతి సందర్భంగా అప్పలస్వామి నాయుడు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థులు వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని. ఈ సందర్భంగా విద్యార్థులకు బిస్కెట్లు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో విల్లూరి రెడ్డమ్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్టాంప్ వెండర్లపై విజిలెన్స్ విచారణ



**విజయనగరం:** రాష్ట్ర వ్యాప్తంగా స్టాంప్ పేపర్ అమ్మకందారులపై విజిలెన్స్ శాఖ జరిపిన తనిఖీలలో భాగంగా శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి ఏ సురేష్ బాబు ఆదేశాల మేరకు గురువారం విజయనగరం పట్టణంలో పలు లైసెన్స్ స్టాంప్ వెండర్లను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయడమైనది. తనిఖీల్లో కొందరు స్టాంప్ వెండర్లు నిర్దేశిత ముఖ విలువ కన్నా అధిక ధరలకు స్టాంప్ పేపర్లను అమ్ముతున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించి సంబంధిత అమ్మకాందరుల పై చర్యలకు సిఫారసు చేయనున్నారు. ఈ దాడులలో విజిలెన్స్ ఇనస్పెక్టర్ సింహాచలం, హెడ్ కానిస్టేబుల్ అప్పన్న, పురుషోత్తం పాల్గొన్నారు.

### కాకినాడ హోప్ ఐలాండ్‌లో విద్యా, వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలి

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** తాళ్ళరేవు మండలం, చిన్న బొడ్డు వెంకటయ్యపాలెం గ్రామ పరిధిలో ఉన్న హోప్ ఐలాండ్ లో నివసిస్తున్న ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు పూర్తిస్థాయిలో విద్యా, వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో ఉన్న హోప్ హైలాండ్ లో నివసిస్తున్న ప్రజల జీవన స్థితిగతులు, అక్కడ ఉన్న వసతులు, ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నియమించిన రెవెన్యూ, విద్యా, వైద్య, త్రాగునీరు, విద్యుత్త్, మత్స్య, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖల అధికారులతో కూడిన బృందం హోప్ ఐలాండ్ ను సందర్శించి సమగ్ర నివేదికను సిద్ధం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు కృతికా శుక్లా ఆయా శాఖల అధికారులతో కలిసి హోప్ ఐలాండ్ అభివృద్ధి, సంక్షేమానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హోప్ ఐలాండ్ లో నివసిస్తున్న ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందించడంతోపాటు విద్యా, వైద్య, తాగునీరు ఇతర మౌళిక వసతుల కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యాశాఖకు సంబంధించి ఒక విద్యా వాలంటీర్ ను, వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఆశా వర్కర్, మహిళా శిశు సంక్షేమం శాఖ నుంచి అంగన్వాడీ సేవలు తదితరులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం హోప్ హైలాండ్లో 70 కుటుంబాలు, సుమారుగా 169 మంది ప్రజలు నివసిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. మత్స్యకారులకు సామాజిక భవనం, మహిళా మత్స్య సహకార సంఘం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణ, అధికారుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ఒక బోటు నిర్వహణకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. సమావేశంలో జిల్లా అటవీ అధికారి ఐవికె రాజు, మత్స్య శాఖ అధికారి పి.సత్యనారాయణ, ఐసీడీఎస్ పీడీ కె ప్రవీణ, డిప్యూటీ డీఈవో డానియల్ రాజు, డీటిసీవో పి. పోశయ్య, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, కాకినాడ డీఎల్డీవో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వి-శాఖ సమాచారమ్

శుక్రవారం 13-01-2023


## స్వామి వివేకానందుని స్ఫూర్తి వచనాలు?

మందలో ఉండకు ..వందలో ఉండటానికి ప్రయత్నించు. ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు.

కెరటం నాకు ఆదర్శం .. లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు.

ప్రతి మనిషికీ వ్యక్తిత్వం ఉన్నట్లే, ప్రతి దేశానికీ, జాతికీ ఒక వ్యక్తిత్వం ఉంటుంది. దాన్ని పరిరక్షించుకోవాలి. అలా చేయనినాడు ఆ జాతి నశించిపోతుంది.

ఏ పనీ అల్పం కాదు. ఇష్టమైన పని లభిస్తే పరమ మూర్ఖుడు కూడా చేయగలడు. అన్ని పనులూ తనకిష్టంగా మలచుకొనేవాడే తెలివైనవాడు.

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దాని వల్ల లభించే ప్రతిఫలం అంత తీయగా ఉంటుంది.

కళింకిత హృదయులకు ఆధ్యాత్మిక వికాసం ఉండదు.

తెలివైన వారి తమ పని తామే సాధించుకోవాలి.

దేవునిపై నమ్మకం లేనివాడు కాదు, ఆత్మవిశ్వాసం లేనివాడే నా దృష్టిలో నాస్తికుడు.

జీవితం పోరాటాల,భ్రమల పరంపర.జీవిత అంతరార్థం సుఖపడడంలో లేదు, అనుభవాల ద్వారా నేర్చుకోవడంలోనే ఇమిడి ఉంది

దైవభక్తి గురుభక్తిలపై అచంచల విశ్వాసం నీలో ఉన్నంత వరకూ నేకెవరూ అపకారం చేయలేరు.

పదిమంది యువకుల్ని నాకివ్వండి. ఈ దేశ స్వరూపాన్నే మార్చేస్తాను.

పిరికితనం మనిషిని నిర్వీర్యుడ్ని చేస్తుంది, ఆత్మవిశ్వాసం మనిషిని విజయపథం వైపు నడిపిస్తుంది.

విద్య మనిషి జీవితానికి వెలుగునిస్తుంది. అతని వికాసానికి, నడవడికకు అది ఎంతో తోడ్పడుతుంది. మనుషులను తేజోమయులను చేస్తుంది

ప్రకృతిని పరిశీలించడం ద్వారా నిజమైన విద్య లభిస్తుంది.

ప్రతి మనిషికీ వ్యక్తిత్వం ఉన్నట్లే, ప్రతి దేశానికీ, జాతికీ ఒక వ్యక్తిత్వం ఉంటుంది. దాన్ని పరిరక్షించుకోవాలి. అలా చేయనినాడు ఆ జాతి నశించిపోతుంది.

నిరంతరం వెలిగే సూర్యున్ని చూసి చీకటి భయపడుతుంది. నిరంతరం శ్రమించేవాణ్ని చూసి ఓటమి భయపడుతుంది.

మనం హీనులమని భావించుకుంటే నిజంగానే హీనులమైపోతాం.

మీ కంటె ఎక్కువ తెలివి, బలం, సత్యం, జ్ఞానం ఇంకొకరికి ఉంటే కోపించి చిందులు తొక్కడం అవివేకం.

విశ్వాసమే బలము, బలహీనతయే మరణము.

వేదకాలానికి తరలిపొండి.

సమాన భావం ఉన్న స్నేహమే కలకాలం నిలబడుతుంది.

సముద్రం మీద వచ్చే అలల మాదిరిగా కాకుండా సముద్రమంత లోతుగా ఆలోచించు.

విశ్రాంతిగా కూర్చుని క్రమక్రమంగా అభివృద్ధి చెందుతాములే అని వేచిచూడకూడదు. వెంటనే ప్రారంభించాలి.

తనకు నచ్చితే మూర్ఖుడు సైతం ఘనకార్యం సాధించగలడు. కాని వివేకి ప్రతి పనినీ తనకు నచ్చే రీతిలో మలుచుకుంటాడు. ఏ పని అల్పమైనది కాదు.

విజ్ఞానం అనేది ఒకరి నుంచి మరొకరికి చేరినపుడే దానికి విలువ. అనంత విజ్ఞానం సంపాదించినా అది నలుగురికీ పంచకపోతే నిష్ప్రయోజనం.

ఒక్క క్షణం సహనం కొండంత ప్రమాదాన్ని దూరం చేస్తే... ఒక్క క్షణం అసహనం మొత్తం జీవితాన్నే నాశనం చేస్తుంది.

జననం-మరణం, మంచి-చెడు, జ్ఞానం-అజ్ఞానం, వీటి మిశ్రమాన్నే మాయ అంటారు. ఈ వలలో అనంత కాలం ఆనందం కోరుకుంటూ చరించవచ్చు.

జీవితం పోరాటాల,భ్రమల పరంపర.జీవిత అంతరార్థం సుఖపడడంలో లేదు, అనుభవాల ద్వారా నేర్చుకోవడంలోనే ఇమిడి ఉంది.

విద్య మనిషి జీవితానికి వెలుగునిస్తుంది. అతని వికాసానికి, నడవడికకు అది ఎంతో తోడ్పడుతుంది. మనుషులను తేజోమయులను చేస్తుంది.

టన్ను శాస్త్రజ్ఞానం కన్నా ఔన్స్ అనుభవం గొప్పది.

డబ్బులో శక్తి లేదు. కానీ మంచితనంలో, పవిత్రతలో శక్తి ఉంటుంది.

చెలిమిని మించిన కలిమి లేదు, సంతృప్తిని మించిన బలిమి లేదు.

విద్య బాల్యానికి మాత్రమే పరిమితం కాదు. నాకున్న కొద్ది శక్తితో ఇంకా నేర్చుకోవాల్సిన విషయాలెన్నో ఉన్నాయి.

విజ్ఞానం అనేది ఒకరి నుంచి మరొకరికి చేరినపుడే దానికి విలువ. అనంత విజ్ఞానం సంపాదించినా అది నలుగురికీ పంచకపోతే నిష్ప్రయోజనం.

మిణుగురు పురుగు ఉన్న కాస్త వెలుతురును, లోకానికి పంచాలని చూస్తుంది. కాబట్టి మనలో ఏ కొద్ది విజ్ఞానం ఉన్నా అది ఇతరులకు పంచినపుడే ప్రయోజనం,సార్థకత.

అనాలోచితంగా తొందరపడి ఏ పని చేయరాదు. చిత్తశుద్ధి, పట్టుదల, ఓర్పు ఈ మూడు కార్యసిద్ధికి అవశ్యకం. కానీ ప్రేమ ఈ మూడింటి కన్నా ఆవశ్యకం.

స్వార్థం లేకుండా ఉండడమే అన్ని నీతులలోకి గొప్పనీతి. స్వార్థంతో నిండిన ప్రతి పని గమ్యాన్ని చేరడానికి అంతరాయం కలిగిస్తుంది.

సిరి సంపదలు మంచితనాన్ని తీసుకురావు. మంచితనం మాత్రం అభిమానాన్ని,దీవెనలను తీసుకువస్తుంది.

నిరంతరం వెలిగే సూర్యున్ని చూసి చీకటి భయపడుతుంది. నిరంతరం శ్రమించేవాణ్ని చూసి ఓటమి భయపడుతుంది.

భిన్నత్వంలో ఏకత్వాన్ని అన్వేషించడమే విజ్ఞానం.

మనిషికి వెలుగునిచ్చి మనోవికాసానికి తోడ్పడేది విద్య.

మానవునికి అహంకారం తగదు,ఈ దుర్గుణాన్ని విడిచి వినయమనే సుగుణ సంపదను పెంచుకోవడం మేలు కలిగిస్తుంది. వినయం మనిషికి భూషణం వంటిది.

## ఒక రోమన్ క్యాథలిక్ మిషనరీ స్కూల్ లో క్లాసు చెబుతున్న టీచర్



" ప్రపంచంలో ఒక్క క్రైస్తవులు మాత్రమే స్వర్గానికెళతారని భోదిస్తున్నారు. అది విన్న ఒక బాలుడు పరిగెత్తుకుంటూ ఇంటికెళ్ళి "నానా క్రైస్తవులు మాత్రమే స్వర్గానికి కెళుతారంటకదా? నాకున్న స్నేహితులందరూ హిందువులే మరి స్వర్గంలో ఎవరితో ఆడుకోవాలని అడిగాడు, అప్పుడు వాళ్ళ నాన ఆ అబ్బాయి తల నిమురుతూ నువ్వూ అన్ని మతాలనూ సమానంగా చూడు... అందరూ నీతో వుంటారన్నాడు..తన తండ్రి మాట తూచా తప్పకుండా పాటించాడా కుర్రాడు.. ఒకేజాతి,ఒకే మతం ,ఒకే దేవుడన్న నారాయణగురు భోదనతో ప్రభావితమై ఈనాటికి ఆ సిద్ధాంతాలను పాటించడమేగాక ప్రజలకు సైతం పాటలరూపంలో చైతన్య పరుస్తున్నాడు..

అతడే కె.జే. యేసుదాసు.. అపరగానగంధర్వుడు..

భారతీయ సంగీత ప్రపంచంలో ఈయన పేరు తెలియనివారుండరంటే అతియోక్తిలేదు.1940 జనవరి 10 న ఒక పేదకుంటుంబంలో జన్మించారు.నాన అగస్టీన్ జోసఫ్ ,తల్లి ఆలిస్ కుట్టి..అగస్టీన్ మంచి శాస్త్రీయసంగీత విద్వాంసుడు..అందుకే దాసుగారి మొదటి గురువు ఆయనే!! దాసు కంఠస్వరం చాలా గంభీరంగా విలక్షణంగా ఉండేది. ఆయన గొంతువిని అప్పటి గొప్పసంగీత విద్వాంసులైన సెమ్మగుడి.శ్రీనివాసన్ గారు.కె.అర్ కుమార్ స్వామి వంటి వారు తమ శిష్యునిగా చేసుకున్నారు.

అయితే చెంబై.వైద్యనాథన్ భాగవతార్ అనే గాయకుడు దాసుగారిని మంచి సంగీతకారుడిగా తీర్చిదిద్దారు..తన శిష్యుని కోసం గురువాయూర్ దేవస్థానకమిటీనే ధిక్కరించారు వైద్యనాథన్ గారు..

అప్పట్లలో కేరళలో ప్రతిగ్రామంలో దాసుగారి కచేరి జరిగిందట..అయితే 1961 నవంబరు 14 ఒక మళయాళ సినిమాకు పాట పాడటం ద్వారా సినీరంగప్రవేశము చేసిన దాసుగారు ఇంక వెనుకతిరిగిచూడలేదు..తెలుగులో అంతులేని కథ సినిమాలో పాడిన"దేవుడే ఇచ్చాడు..వీధి ఒక్కటి పాటతో ,తమిళ,తెలుగు సినీ పరిశ్రమలలో ఆయనకు ఎదురులేకుండా పోయింది. బాలు లాంటి సింగరే మూడు సంవత్సరాలు ఇబ్బంది బడ్డారంటే ఆయన ప్రతిభ అర్థం చేసుకోవచ్చు!!

1976లో హింధీలో రవీంద్రజైన్ సంగీతసారథ్యంలో వచ్చిన చిత్ చోర్ సినిమా లో దాసు పాడిన"గొరితెరా గావ్ బడా ప్యారా., మైతోగయా మారా ఆకే యహారే.."పాట భారత్ అంతా మారుమ్రోగింది..దీనితో హింధీగాయకులందరూ సంఘటితమై ఆయనచేత పాట పాడిస్తే మేము పాడమనే స్థాయికి వచ్చారు!! రవీంద్రజైన్ పుట్టుకతోనే అంధుడు,, ఆయన ఏమనేవాడంటే దేవుడు ఒకసారి నాకు కనుచూపు ప్రసాధిస్తే యేసుదాసు రూపం చూసి తరిస్తాను" ఇది చాలు దాసుగారి గొప్పధనం చెప్పడానికి!!

క్రైస్తవుడివై వుండి పరదేవు ళ్ళను స్తుతిస్తూ పాటలు పాడినందుకు ఆ మతపెద్దలు ఆయనను వెలివేసినప్పుడు"నేను కళాకారుడును, నాకు అన్ని మతాలు అవసరమని బదులిచ్చాడు!! 1971లో ఇండోపాక్ యుద్ధం అప్పుడు వీధి,వీధి తిరిగి సంగీతకచేరిలు చేసి వచ్చిన విరాళాలు ఇందిరాగాంధికి ఇచ్చిన దేశభక్తుడు!! మనదేశంలో ఒక్క కాశ్మీరి,అస్సామీ భాషలలో తప్ప మిగతా అన్ని భాషలలోనూ పాటలు పాడిన ఘనత ఈయనగారిదే!! ఇవే కాకుండా మలేసియన్ ,రష్యన్ ,అరబిక్ ,లాటిన్ ,ఇంగ్లీషుభాషలలో సహితం పాటలుపాడి శ్రోతలను అలరించారు.. కొన్ని పాటలు యేసుదాసు కంఠంతోనే వినాలనిపించేంతగా ప్రజలు విశ్వసిస్తారంటే అతిశయోక్తికాదు!! ఆయన గొప్పతనం ఏమిటంటే ఆయన పాడిన హరివరాసనం అనే పాట అయ్యప్పస్వామిని నిద్రపుచ్చేపాటగా ట్రావెన్ కోర్ దేవస్థానం తీసుకుంది,,అలాగే మేలుకొలుపుపాట ఆయనదే!! ఇప్పటి వరకు 40000 పాటలు పాడారాయన!!

ఆయన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ..ఆయనకు మంచి ఆరోగ్యము,ప్రశాంత జీవనమును దేవుడు ప్రసాధించాలని కోరుకుంటున్నాను!!"

"స్వరాగ గంగా ప్రవాహమే"

## ఘనంగా వివేకానందుని జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆ మహనీయునికి జయంతి వేడుకలు అనకాపల్లి సత్యనారాయణపురం శ్రీ కనకదుర్గమ్మ కొండ దిగువన ఉన్న వివేకానంద స్వామి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా స్వామి వివేకానంద కి బోయిన రమణాజీ ఆలయ ధర్మకర్త పుష్పమాల వేసి వేడుకలను మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు యడ్ల త్రినాధరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద కి ఘన నివాళులు అర్పిస్తూ ఆయన చేసిన ఆధ్యాత్మిక సింహనాదం భారతతో పాటు యావత్ ప్రపంచాన్ని జాగృతం చేసిందని లేవండి మేల్కొనండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి ఆయన చెప్పిన వాక్కులను స్ఫూర్తితో యువత కార్యోన్ముఖులు కావాలని అందరు హృదయాలలో ఒకే దైవత్వము అవిష్కృతము కావాలని తెలిపారు. తదనంతరం సత్యనారాయణపురం గ్రామ వాసులకి సుమారు 100 చీరలు పేదలకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు .మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మేడిశెట్టి సత్తిబాబు ఆలయ అర్చకులు ధర్మాచార్యులు అస్థాన కవి కొచ్చర్ల నరసింహారావు గారు రేజేటి శ్రీనివాసాచార్యులు కోరుకొండ శివ మల్ల భోగలింగం బొట్ట అప్పారావు రాయపు రెడ్డి రామచంద్ర రావు రామలక్ష్మి శ్రీదేవి శంకర్రావు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత లోపాన్ని అధిగమించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు, చిన్నపిల్లలలో రక్తహీనత లోపాన్ని అధిగమించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి..రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి గురువారం ఉదయం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా..జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లు బలోపేతం, వైద్య శాఖలో ఖాళీలు భర్తీ, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌బీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి విద్యార్థుల హాజరు, రక్తహీనత పరీక్షలు, బాల్యవివాహాలుబీ విద్యాశాఖకు సంబంధించి రెండో దశ నాడు-నేడు పనుల పురోగతిబీ పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఉపాధి హామీ పథకం, అమృత్ సరోవర్ పనులు, జగనన్న స్వచ్ఛ సంకల్పం తదితర ఇతర ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా..అధికారులతో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు, చిన్నారులకు నూరు శాతం రక్తహీనత పరీక్షలు నిర్వహించాలని ఇందుకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. రిస్క్ ఉన్న గర్భిణీ స్త్రీలను ముందుగానే గుర్తించి, తగిన వైద్య సదుపాయాలు కల్పించాలని కలెక్టరు తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి జిల్లాలో బాల్యవివాహాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమాలు నిర్వహించే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీవో పి.త్రినాథ్‌బీ డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎం.శాంతిప్రభ, డీపీవో ఆర్.విక్టర్‌బీ గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, కాకినాడ, పెద్దాపురం డివిజన్ల డీఎల్డీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న రంగవల్లుల పోటీ

### నేడు శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

**విజయనగరం:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా, స్థానిక శిల్పారామంలో జిల్లా యంత్రాంగం గురువారం ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో మహిళలు, బాలికలు హాజరై పోటీలో పాల్గొని, పోటాపోటీగా రంగవల్లులను తీర్చిదిద్దారు. ఉత్తమ రంగవల్లులను ఎంపిక చేసి, శుక్రవారం జరిగే సంక్రాంతి సంబరాల్లో బహుమతులు అందజేయనున్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఎపిడి సావిత్రి, మెప్మా పిడి సుధాకరరావు, జిల్లా పర్యాటకాధికారి పిఎస్‌వి లక్ష్మీనారాయణ, ఐఅండ్‌పిఆర్ ఎడి డి.రమేష్, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

**నేడు శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు**

సంక్రాంతి సంబరాలను శుక్రవారం శిల్పారామంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 10 గంటలకు హరిదాసు కీర్తనలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమవుతాయి. దీనిలో భాగంగా సంప్రదాయ పిండివంటల ప్రదర్శన, గంగిరెద్దులు, గాలిపటాల ప్రదర్శన, కోలాటం, చెక్క భజన తదితర సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

సాయంత్రం 4 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, సంప్రదాయ వస్త్రధారణ పోటీలు ఉంటాయి. ఈ కార్యక్రమాల్లో జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు, వివిధ సాంస్కృతిక సంస్థలు పాల్గొంటాయి. ఈ కార్యక్రమాల్లో పెద్ద ప్రజలంతా ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.సూర్యకుమారి ఒక ప్రకటనలో కోరారు.

## ఇంటి వ్యర్థాలను రోడ్లపై వేయకండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సంక్రాంతి సందర్భంగా ఇళ్ళలో శుభ్రం చేసిన వ్యర్థాలను రోడ్లపై విచ్చల విడిగా వేయరాదని, నగర ప్రజలకు జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. సంక్రాంతి పురష్కరించుకొని తమ ఇండ్లను శుభ్రం చేసిన పాత సామాగ్రి, వ్యర్థాలను రోడ్డుపై వేయకుండా ఇంటికి వచ్చే క్లాప్ వాహనానికి అందించి నగర పరిశుభ్రతకు తోడ్పాటు అందించాలన్నారు. ఇంటిలో పాడైన తలగడలు, పరుపులు, పాత వస్తువులను క్లాప్ వాహనానికి అందించాలన్నారు. అలాగే భోగి సందర్భంగా భోగి మంటలు తారు రోడ్డుపై వేయరాదని, తారు కాలిపొయి రోడ్డు గుంటలు పడతాయని, టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు భోగి మంటలలో వేయరాదని, టైర్లు, ప్లాస్టిక్ వస్తువుల వలన కాలుష్యం పెరిగిపోతుందని, అందుకు సహజ సిద్ధమైన పిడకలు, కర్రలు లాంటివి ఉపయోగించాలని భోగి మంటలు వేసేటప్పుడు పిల్లలు, వృద్ధులను దృష్టిలో ఉంచుకొని వేగంగా మండే పెట్రోల్, డీజిల్ ఉపయోగించకుండా జాగ్రత్తలు పాటించి భోగి మంటలు వేసి వేడుక జరుపుకోవాలని కమిషనర్ ప్రజలకు తెలిపారు.

## అనకాపల్లిఎంపీ సత్యవతిని మర్యాద పూర్వకంగా కలిసిన జోనల్ కమిషనర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మని వారి క్యాంపు కార్యాలయంలో అనకాపల్లి జోన్ జి వీఎంసీ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే వెంకటరమణ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఆరిలోవలో స్వామి వివేకానంద జయంతి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12వ వార్డు మయూరి నగర్ నందు మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు , 12వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ హాజరయ్యారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరుపేద వృద్ధులకు ఇద్దరు కు బియ్యం బస్తాలు, మిగతా వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. వైసిపి వార్డు అధ్యక్షుడు కన్నేటి సుబ్బారెడ్డి, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ మోహన్ రావు, మయూరి నగర్ అసోసియేషన్ సభ్యులు కృష్ణారావు, వరహాలు , స్థానిక నాయకులు హుస్సేన్, సూర్యారావు, రొంగలి శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఆరిలోవ లో గల అమ్మ నాన్న వెల్ఫేర్ అసోసియేషన్ కు బియ్యం బస్తాలు వృద్ధులకు పండ్లు దుప్పట్లు పంపిణీ చేశారు.

## డైట్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంభరాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** డైట్ ఇంజనీరింగ్ కళాశాల లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పిండి వంటలు , కుండ పెయింటింగ్ , స్లో సైక్లింగ్, సంక్రాంతి ప్రొటోటైప్, రంగుల ముగ్గులు పోటీలు మరియు సంక్రాంతి సంప్రదాయ వస్త్రాధరణ పోటీలలో పాల్గొన్నారు . భోగి మంటలు చుట్టూ కోలాటం, గంగి రెద్దు విన్యాసాలు మరియు హరిదాసు ఆలపించిన గేయాలు విశేషంగా ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ శ్రీ.దాడి రత్నాకర్ గారు సంక్రాంతి పండుగ యొక్క ప్రాధాన్యతను వివరించారు. గవర్నింగ్ బాడీ మెంబెర్ దాడి అచ్యుత గారు పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేసినారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా.నరసింహం గారు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంట రావు గారు , డీన్ అడ్మిన్ డాక్టర్ కె.ఎస్.ఈశ్వర రావు గారు మరియు వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు రాక

**విజయనగరం:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం జిల్లాకు వస్తున్నారు. మంత్రి శనివారం ఉదయం 7 గంటలకు నగరానికి చేరుకొని స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# అంబరాన్ని అంటినసంక్రాంతి సంబరాలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం లోనున్న శ్రీ గౌరీ సేవా సంఘం కొణ తాల సుబ్రహ్మణ్యం కళ్యాణ మండపంలో డాక్టర్ హిమ శేఖర్ డిగ్రీ కళాశాల యాజమాన్యం సంక్రాంతి, శ్రీ వివేకానంద స్వామి జయంతిని పురస్కరించుకొని సంక్రాంతి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. 2000 సంవత్సరం ముందు నాటి పాత కొత్త సినీ పాటలకు అనుగుణంగా ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రదర్శన గా సంక్రాంతి సంబరాలు గెలుపొందింది. ద్వితీయ తృతీయ బహుమతులు అందాల లోకం యోగా టీం విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు గెలుపొందాయి. దశావతారాలు, జై హనుమాన్ ప్రదర్శనలు ప్రత్యేక బహుమతులను గెలుపొందాయి. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ కొణతాల జనార్ధన్ నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పార్థసారథి, కళాశాల ప్రిన్సిపాల్ కే రమేష్, అధ్యాపకులు కే పరమేశ్వరరావు, కే సీతారాం ,కే రాజ్ కుమార్, గళ్ళ రాజు, భారతీయ జనతా పార్టీ నాయకులు పొన్నగంటి అప్పారావు, డి పరమేశ్వరరావు, రామకృష్ణ, కే అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వివేకానంద 121 జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్వామి వివేకానంద 121వ జయంతి పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం గొల్ల వీధి వివేకానంద విగ్రహానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ వివేకానంద స్వామి రామకృష్ణ పరమహంస శిష్యుడు యోగ తత్వ శాస్త్రంలో సమాజంపై అత్యంత ప్రభావం కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు స్వామి వివేకానంద, భారతదేశం పుణ్యభూమి సంపద కారం మన భారత జాతికి ఎప్పుడు ఆదర్శాలు కాలేదని భారతీయుడు ఎవరైనా సరే జాతి మత తార కమ్యూయం లేకుండా పేద గొప్ప ఓలా విపక్షతను దగ్గరకు రానీయకుండా అందరూ నా సహోదరులు అని చాటాలని జాతికి సాంకేతాలు ఇచ్చారని నాగ జగదీష్ తెలిపారు.

అతని ఆశయం సాధన కోసం మనమందరం ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన సేవలను స్మరిస్తూ భారత ప్రభుత్వం వివేకానంద జన్మదిన జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం మనకు ఆనందదాయకమని నాగ జగదీష్అన్నారు.ఈ కార్యక్రమంలో బోడి వెంకట్రావు కోట్నీ రాంబాబు,మారిశెట్టి శంకర్రావు, బొడ్డేడ మురళి,కాంద్రేగుల సత్యనారాయణ, పాలిమేర ఆనంద్, బర్నికాన శ్రీనివాసరావు, విల్లూరి రమణబాబు, బుద్ధ భువనేశ్వరరావు, విల్లూరి సత్తిబాబు, రీసు అప్పల చారి ,దుర్గ నాయుడు, తుమ్మల నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# హిందూవ్యతిరేక నిర్ణయాలపై బిజెపి ఆధ్వర్యంలో నిరసన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆధ్యాత్మిక కేంద్రము, భూతల వైకుంఠంగా హిందువులు కొలిచే తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయం తిరుపతిని ఒక వ్యాపారకేంద్రం గా చూస్తూ భక్తులకు కల్పించే వసతి సదుపాయాల అద్దెలను పెంచి సామాన్యున్ని స్వామికి దూరం చేయాలని చూస్తున్న వై సీ పీ ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. గురువారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో తిరుమలలో టీటీడీ పెంచిన అద్దెలు వెంటనే తగ్గించాలి అని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, , జిల్లా ప్రధాన కార్యదర్శులు చదరం నాగేశ్వర రావు, పట్టాభి ప్రసాద్ , ఎస్ సి మోర్చ జిల్లా అధ్యక్షులు కొండబాబు మాస్టర్,యువ మో ర్చా జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్, కిసాన్ మో ర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంతిన సాయి రామ్, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ చర్చలు సఫలం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 23 అంశాల ఒప్పందం అమలు చేయని కారణంగా తేది : 9-01-2023న నీటి సరఫరా విభాగంలో ఒకరోజు టోకెన్ సమ్మె చేసిన దరిమిలా నగరంలో నీటి సరఫరా బంద్ అయిన సంగతి అందరికీ తెలిసిందే.

కమీషనర్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు జివియంసి చీఫ్ ఇంజనీర్ శ్రీ రవికృష్ణం రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీ వెంకటరావు, శ్రీ సుధాకరరావు ఇతర అధికారులతో జివియంసి వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రతినిధులు అధ్యక్షులు పి.వెంకటరెడ్డి, జి.సుబ్బారావు గారి నాయకత్వంలో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఫిట్టర్ హెల్పర్, ఎలక్ట్రికల్ హెల్పర్ మరియు టర్న్‌కాక్‌లకు సెమిస్కిల్డ్ వేతనం 18,500/- రూ. చెల్లించుటకు, 60సంవత్సరంలకు రిట్కైర్ అయిన, చనిపోయిన కార్మికుల బిడ్డలకు ఉపాధి కల్పించుటకు, కెనాల్‌పైన పనిచేసే సెక్యూరిటీ గార్డ్‌ల పని ఆధారంగా డిజిగేషన్ మార్చి వారికి సెమిస్కిల్డ్ వేతనం 18,500/-రూ చెల్లించుటకు, కార్మికులందరికీ వారం సెలవు, 9 పండగల సెలవులు, 15 క్యాజువల్ సెలవులు అమలు, 12 నెలల జివో ఏరియర్స్ చెల్లింపు, మట్టిఖర్చు 15వేల రూ అమలు మరియు సిబ్బంది పెంచుటకు రవికృష్ణగారు అంగీకరించారు. మొత్తం 23 అంశాలు సంబంధించి గౌ కమిషనరు మరియు కౌన్సిల్ తీర్మానం పంపి అమలు చేస్తామని అంగీకరించారు. అయితే ఫిబ్రవరి ఆఖరు తేదిలోగా సదరు అంగీకరించిన అంశాలు అమలు చేయనిచో జి-20 సమ్మిట్ ముందే సమ్మెకు వెళ్ళతామని సిఐటియు యూనియన్ స్పష్టం చేసింది. 1030మందికి సెమిస్కిల్డ్ వేతనాలు ఇస్తే 4కోట్లు భారం పడుతుందని చెప్పడం అర్థం లేదు. జనవరిలో కేవలం 5.7శాతం (810) మాత్రమే జీతం పెరిగిందని కాంట్రాక్టు లేబర్ చట్టం, కనీస వేతనం చట్టం, ఫ్యాక్టర్ల చట్టం మరియు ఎపి గజిట్ కోడ్ అన్ వెజెస్ 2022 రూల్స్ ప్రకారం వీరంతా సెమిస్కిల్డ్ క్రిందకు వస్తారని సిఐటియు యూనియన్ స్పష్టం చేసింది. నేరుగా కమీషనర్ మరియు మేయర్ ముందుస్తు అనుమతి తీసుకొని అమలు చేసి తరువాత కౌన్సిల్ అమోదం తీసుకోవాలని ఆ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ చర్చల్లో నీటి సరఫరా యూనియన్ నాయకులు శంకర్‌రెడి, ఆదినారాయణ, మోహన్‌రావు, వెంకటరావు, చినబాబు, చిన్నారావు, త్రినాథ్, రాజు, సూరిబాబు, సత్యనారాయణ మరియు జివియంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, కార్యదర్శులు ఉరుకూటి రాజు, టి.నూకరాజులు పాల్గొన్నారు.

# గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం మండలం, పెదభోగిలి2 సచివాలయం పరిధిలోగల అప్పయ్యపేట గ్రామంలో ఎమ్మెల్యేఅలజంగి జోగారావు సారధ్యంలో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఈరోజు ఉదయం ప్రారంభమై సాయంత్రం వరకు నిరంతరంగా కొన సాగుతున్నది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం చేసిన మేలును వివరించి, వారి సమస్యలు పరిష్కరించి వారి వద్ద నుంచి ఆశీర్వాదములు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక ఎంపీటీసీ సభ్యులు బురిడీ కుసుమ, సూర్యనారాయణ దంపతులు, పంచాయతీ ప్రజా ప్రతినిధులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు, మండల అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశాఖ జనసేన ఎంపీ అభ్యర్థిగా నాగబాబు...?



**విజయవాడ:** ఏపీలో పొత్తుల నుంచి కథ కాస్తా ముందుకు జరిగి అభ్యర్థుల ఖరారు దాకా వస్తోంది. సీట్లు ఎన్ని ఇస్తారు అన్నది మెల్లగా మబ్బులు వీడుతూ కీలక స్థానాలలో పోటీ చేసే వారి పేర్లు కూడా ప్రచారంలోకి వస్తున్నాయి. ఏపీలో జనసేన తెలుగుదేశం పార్టీల మధ్య పొత్తు కుదిరిపోయింది అని అంటున్నారు. ఇక ఎన్ని ఎమ్మెల్యే సీట్లు ఇస్తారు అంటే పాతిక నుంచి ముప్పయి అని అంటున్నారు.అలాగే అయిదు దాకా ఎంపీ సీట్లు దక్కవచ్చు అని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనసేనకు ఉత్తరాంధ్రా ఉభయ గోదావరి జిల్లాల నుంచి ఎక్కువగా సీట్లు ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధపడింది అని అంటున్నారు. ఇక విశాఖ ఏపీలో ప్రతిష్టాత్మకమైన ఎంపీ సీటు. ఇక్కడ నుంచి ఎవరు గెలిచినా ఢిల్లీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుంది.అలాంటి సీటు మీద జనసేన కన్ను పడింది. అంతే చంద్రబాబు కూడా ఓకే చేసేశారు అని అంటున్నారు. నిజానికి నర్సాపురం సీటుని కూడా జనసేన కోరుకున్నా అక్కడ వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామక్రిష్ణం రాజుకు బాబు మాట ఇచ్చి ఉన్నందువల్ల ఆయనకు తెలుగుదేశం తరఫున మరోసారి ఎంపీగా పోటీ చేయిస్తారు అని తెలుస్తోంది. దాంతో గత ఎన్నికల్లో నర్సాపురం నుంచి పోటీ చేసిన మెగా బ్రదర్ నాగబాబుని విశాఖ ఎంపీ సీటుకు షిఫ్ట్ చేస్తారు అని చెబుతున్నారు.ఇక విశాఖలో 2019 ఎన్నికల్లో జనసేన ఒంటరిగా పోటీ చేస్తే రెండు లక్షల 84 వేల దాకా ఓట్లు వచ్చాయి. దాంతో పాటు విశాఖ సిటీలో చాలా అసెంబ్లీ సీట్లు జనసేన కోరుకుంటోంది. అదే విధంగా జనసేనకు విశాఖ సిటీలో పట్టుంది. ఇవన్నీ కలసి జనసేన నుంచి నాగబాబు వంటి టవరింగ్ పర్సనాలిటీ పోటీకి దిగితే కచ్చితంగా గెలుస్తారు అని అంటున్నారు.అదే టైం లో తెలుగుదేశానికి విశాఖ ఎంపీ సీటు రెండు దశాబ్దాలుగా అందని పండుగా మారింది. చివరి సారిగా 1999లోనే తెలుగుదేశం గెలిచింది. 2004 2009లలో కాంగ్రెస్ నుంచి నేదురుమల్లి జనార్ధనరెడ్డి దగ్గుబాటి పురంధేశ్వరి గెలిచారు. 2014లో తెలుగుదేశం మద్దతుతో బీజేపీ అభ్యర్థి హరిబాబు గెలిచారు. 2019లో వైసీపీ నుంచి ఎంవీవీ సత్యనారాయణ గెలిచారు. దాంతో ఈ సీటు విషయంలో తెలుగుదేశం వదిలేసుకోవడమే బెటర్ అని డిసైడ్ అయిందట.అదే విధంగా నర్సాపురంలో తెలుగుదేశానికి మంచి బలం ఉంది. అలాగే చూసుకుంటే వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామను తమ పార్టీ నుంచి పోటీకి దించితే జగన్ సర్కార్ మీద ఆయన మరింత పదునుగా విమర్శలు చేసి తమకు లబ్ది చేకూరుస్తారు అని ఆలోచిస్తున్నారుట. దాంతో బాబు మార్క్ స్కెచ్ లో అటు జనసేనకు ఇటు తెలుగుదేశానికి లాభం కలుగుతుంది అని అంటున్నారు. ఇవన్నీ చూస్తే విశాఖ నుంచి మెగా బ్రదర్ పోటీకి దిగడం ఖాయమే అని అంటున్నారు.

# సోమేష్ కుమార్ స్వచ్ఛందంగా పదవీ విరమణ?

## జగన్‌తో గంటకు పైగానే సోమేష్ కుమార్ భేటీ



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** తెలంగాణ హైకోర్టు ఆదేశాలతో రిలీవ్ అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ఏపీ సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. దాదాపు గంట పాటు ఈ భేటీ సాగింది. మీడియాతో మాట్లాడేందుకు సోమేష్ విముఖత వ్యక్తం చేశారు. తాజా పరిణామాలపై జగన్ సోమేష్‌ను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి రిపోర్ట్ చేసిన అనంతరం సోమేష్ సీఎం జగన్ దగ్గరకు వెళ్లారు. సోమేష్‌కుమార్ జీఏడీలో రిపోర్ట్ చేసి స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసేందుకు రాజీనామా లేఖను ఇవ్వాలని సోమేష్‌కుమార్ డిసైడ్ అయినట్లు సమాచారం. రాజీనామా అనంతరం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా సోమేష్‌కుమార్‌ను నియమిస్తారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం సీఎస్ స్థాయి పోస్టులేమీ ఖాళీగా లేవు. ప్రస్తుత ఏపీ సీఎస్ జవహర్ కూడా 2024 జూన్ వరకూ ఈ పోస్టులో కొనసాగేందుకు ఛాన్స్ ఉంది. సీఎంవోలో ఇతర ప్రధాన పోస్టులు కూడా గతేడాది నవంబర్‌లోనే.. అంటే ఇటీవలే భర్తీ కావడంతో సోమేష్ కుమార్‌కు సీఎస్ స్థాయి పోస్టు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేష్ అంతకంటే తక్కువ స్థాయి పోస్టుల్లో విధులు నిర్వర్తించేందుకు సిద్ధంగా లేరు. దీంతో.. రాజీనామా చేసి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా బాధ్యతలు స్వీకరించడమే మేలనే అభిప్రాయంలో సోమేష్ కుమార్ ఉన్నట్లు తెలిసింది.సోమేశ్ తెలంగాణ ప్రభుత్వంలో ఒక వెలుగు వెలిగారని చెప్పొచ్చు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత అత్యధిక కాలం పని చేసిన సీఎస్‌గా నిలిచిపోయారు. రాష్ట్రం ఆవిర్భవించిన మొదట్లో సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ శర్మ రెండున్నరేళ్ల పాటు పని చేశారు. తర్వాత ప్రదీప్ చంద్ర నెల రోజులు, ఎస్పీ సింగ్ 13 నెలల పాటు సీఎస్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం సీఎస్‌గా నియమితులైన ఎస్‌కే జోషి 23 నెలల పాటు పని చేశారు. తెలంగాణ ఐదో సీఎస్‌గా 2019 డిసెంబర్ 31న పదవీ బాధ్యతలు చేపట్టిన సోమేశ్ కుమార్ గత డిసెంబర్ 30 నాటికి మూడేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్నారు. మంగళవారం నాటికి ఆయన పదవీ కాలం మూడేళ్ల 11 రోజులు అయ్యింది. ఎక్కువ కాలం పని చేసిన సీఎస్‌గా ఆయన ఉండిపోయారు. ఆయన ఈ సంవత్సరం డిసెంబర్ 30న పదవీ విరమణ చేయనున్నారు. అంటే ఇంకా ఏడాది పాటే ఆయనకు సర్వీసు మిగిలి ఉంది. ఇంతలో ఏపీకి వెళ్లాల్సి వచ్చింది.



# తిరుమలేశా.. కొండపై ఉండేదెలా?



తిరుపతి: ఒక రోజుకు ఒక గదికి రూ.150 ఉన్న అద్దె ఇప్పుడు రూ.1,700. రూ.200 ఉన్న పెద్ద గది అద్దె ఇప్పుడు రూ.2,200. లాభార్జనే లక్ష్యంగా పనిచేసే ఏ ప్రైవేటు హోటల్ యాజమాన్యమో ఇలా ధరలు ఇష్టానుసారం పెంచిందనుకుంటే పొరపాటే. శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని కనులారా దర్శించుకోవాలని ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తిరుమల చేరుకునే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) వడ్డిస్తున్న ధరల వాతలివి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు లాభాపేక్ష లేకుండా సౌకర్యాలు కల్పించాల్సిన తితిదే... వాణిజ్య ధోరణిలో ఆలోచిస్తూ గదుల అద్దెలు పెంచడంపై భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం, తితిదే పాలకవర్గం.. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడంపై కాకుండా, వారి నుంచి డబ్బు పిండటంపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నాయి. ఇప్పటికే లడ్డూ సహా ప్రసాదాల ధరలు పెంచి భక్తులపై భారం మోపిన తితిదే... క్రమంగా తిరుమల కొండపై ఉన్న అతిథి గృహాల్లో గదుల ధరల్ని ప్రైవేటు హోటళ్ల తరహాలో పెంచేయడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. తితిదే ఒకానొక దశలో వివిధ ఆర్జిత సేవల ధరల్ని పెంచాలని ప్రయత్నించి తీవ్ర విమర్శలు రావడంతో వెనక్కి తగ్గింది.

తితిదే పాలక మండలి సమావేశంలో... అధికారులు ఒక ధర చెబితే, దాన్ని ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మరిన్ని రెట్లు పెంచేస్తూ.... వేలంపాట పాడినట్టుగా శ్రీవారి సేవల టికెట్ ధరల్ని పెంచాలనుకున్న తీరు అప్పట్లో టీవీ ఛానళ్లలో ప్రత్యక్షంగా ప్రసారమైంది. అది తీవ్ర చర్చకు, విమర్శలకు దారితీసింది. దాంతో ఆర్జిత సేవల టికెట్ల ధరల పెంపుపై తితిదే వెనక్కి తగ్గింది. తర్వాత మరెప్పుడూ తితిదే పాలక మండలి సమావేశాల్ని ప్రత్యక్ష ప్రసారం చేయలేదు. ఆ పరిణామంతో ఆర్జిత సేవల టికెట్ల పెంపు ప్రతిపాదనల్ని విరమించుకున్న తితిదే... గదుల అద్దెలు పెంచడం, భక్తులకు ఉచితంగా ఇచ్చే లడ్డూల సంఖ్యను కుదించడం, ప్రసాదం ధరల పెంపు లాంటి చర్యలకు పాల్పడుతోంది.

ఆర్జితసేవా టికెట్ల ధరలు ఎంత పెంచినా సామాన్యులకు ఇబ్బంది లేదు. అవి కొనేవారిలో ఆర్థిక స్తోమత, పలుకుబడి గలవారే ఎక్కువ మంది ఉంటారు. కానీ గదుల అద్దెల పెంపు భారం ఎక్కువగా సామాన్యులు, మధ్యతరగతి, దిగువ మధ్య తరగతిపైనే పడుతోంది. కావాలంటే ధనికులు ఉపయోగించే, ఎక్కువ సౌకర్యాలున్న అతిథి గృహాల్లో ధరలు పెంచి, సామాన్యులపై భారం లేకుండా చూడొచ్చు. సామాన్యులుండే అతిథి గృహాల్లో స్వల్పంగా పెంచినా ఇబ్బంది పడరు. 2022-23 సంవత్సరానికి తితిదే బడ్జెట్ రూ.3,096.40 కోట్లు. అంత భారీ బడ్జెట్ ఉన్న తితిదే... తలుచుకుంటే సామాన్య భక్తులపై భారం పడకుండా చూడలేదా? ఇలా అడ్డదిడ్డంగా పెంచడమేంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

**ఒకేసారి 1100 శాతానికిపైగా పెంచేస్తే ఎలా?**

'పేదవాడికి అందుబాటులో వినోదాన్ని అందించాలని సినిమా టికెట్ల ధరల్ని నిర్ణయిస్తే దాని మీదా రకరకాలుగా మాట్లాడుతున్నారు. అలాంటివాళ్లు పేదల గురించి ఆలోచించేవాళ్లేనా? పేదల గురించి పట్టించుకునేవాళ్లేనా? పేదవాళ్లకు వీళ్లు శత్రువులు కాదా.. సినిమా టికెట్ల ధరల్ని తగ్గించడాన్ని సమర్థించుకుంటూ ముఖ్యమంత్రి జగన్ గత ఏడాది జనవరి 1న గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో చెప్పిన మాటలవి. పేదల వినోదంపైనే అంత శ్రద్ధ కనబరిస్తే.. ప్రజలంతా కలియుగ ప్రత్యక్షదైవంగా కొలిచే ఆ శ్రీనివాసుడి దర్శన భాగ్యాన్ని మరింత సులువుగా, పెద్దగా ఆర్థిక భారం లేకుండా సామాన్యులకు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? తిరుమల కొండపై సామాన్య, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండే ఎస్వీ, నారాయణగిరి అతిథి గృహాల్లో గదుల అద్దెలను ఒక్కసారిగా రూ.150 నుంచి రూ.1,700కి పెంచడం ప్రజలపై పెనుభారం కాదా? ఒక్కసారిగా ధరల్ని 1133% పెంచడం ఎలా సమర్థనీయం? తిరుమలలోని అతిథి గృహాలు, కాటేజీల్లో వివిధ కేటగిరీల గదులు సుమారు 7,200 ఉన్నాయి. వాటిలో ఒక గదికి ఒకరోజు అద్దె... ఎస్ఎంసీ, ఎస్ఎన్సీ, ఏఎన్సీ, హెచ్‌వీసీల్లో రూ.50, రాంబగీచా, వరాహస్వామి గెస్ట్‌హౌస్, ఎస్ఎన్‌జీహెచ్, హెచ్‌వీడీసీ, ఏటీసీ, టీబీసీల్లో రూ.100, నారాయణగిరి, ఎస్వీ గెస్ట్‌హౌస్‌లలో రూ.150, విష్ణుపాదంలో రూ.250, వకుళమాత, కౌస్తుభం, పాంచజన్యం, నందకం అతిథి గృహాల్లో రూ.500 చొప్పున ఉండేవి. ఇటీవల నందకం, పాంచజన్యం, కౌస్తుభం, వకుళమాత అతిథి గృహాల ధరల్ని రూ.వెయ్యికి పెంచేశారు. ఎస్వీ అతిథి గృహంలో 31 గదులుండగా, వాటి అద్దెను రూ.150 నుంచి రూ.1700 చేశారు. ఇప్పుడు నాలుగు నారాయణగిరి అతిథి గృహాల్లోని 164 గదుల అద్దెలనూ పెంచేశారు.

**లడ్డూ ధరల మోత**

శ్రీవారికే కాదు భక్తులకూ కొండపై ప్రసాదంగా ఇచ్చే లడ్డూ అత్యంత ప్రీతిపాత్రం. వైకాపా అధికారంలోకి వచ్చాక... లడ్డూ ధరల్ని పెంచేసి, స్వామివారి ప్రసాదాన్ని సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసింది. గతంలో రూ.25 ఉన్న లడ్డూ ధరను రూ.50కి పెంచింది. రూ.25 ఉన్న వడ ధరను నాలుగు రెట్లు పెంచేసి రూ.100 చేసింది. కల్యాణం లడ్డూధరను రూ.100 నుంచి రూ.200కి పెంచింది. ఇదివరకు కాలినడకన తిరుమలకు వచ్చే భక్తులకు 'దివ్యదర్శనం' సౌకర్యం ఉండేది. రోజుకు 20వేల మందికి టోకెన్లు ఇచ్చేవారు. వారికి ఉచితంగా ఒక లడ్డూ, దానికి అదనంగా రెండు లడ్డూలు రూ.10 చొప్పున, మరో రెండు లడ్డూలు రూ.25 చొప్పున అందజేసేవారు. కాలినడకన వెళ్లే భక్తులకు ఉచిత లడ్డూతోపాటు, రూ.70 వెచ్చిస్తే మరో నాలుగు లడ్డూలు లభించేవి. ఇప్పుడు ఏకంగా దివ్యదర్శనాన్నే ఎత్తేశారు. సర్వదర్శనం, స్లాట్ దర్శనానికి వచ్చేవారికీ ఇదివరకు ఒక ఉచిత లడ్డూ, రూ.70కి మరో నాలుగు లడ్డూలు దొరికేవి. ఇప్పుడు ఒక ఉచిత లడ్డూ మాత్రమే ఇస్తున్నారు. బ్రేక్, సుపథం దర్శనాలకు వెళ్లినవారికి ఇది వరకు 2 లడ్డూలు ఇస్తే.. ఇప్పుడు ఒకటే ఇస్తున్నారు.

**ఆర్టీసీ ధరల వడ్డన సరేసరి**

వైకాపా అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ టికెట్ ఛార్జీలను మూడుసార్లు పెంచడం తిరుమల వెళ్లే భక్తులకు భారంగా మారింది. గుడివాడ నుంచి తిరుపతికి ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులో 2019 నవంబరులో టికెట్ ధర రూ.620 ఉండేది. అది రూ.220 పెరిగి... ఇప్పుడు రూ.840 అయ్యింది. కాకినాడ నుంచి తిరుపతికి అప్పట్లో రూ.885 ఉన్న టికెట్ ధర ఇప్పుడు రూ.1,190కి చేరింది. వైకాపా అధికారంలోకి వచ్చేనాటికి తిరుపతి నుంచి తిరుమలకు ఆర్టీసీ బస్సులో టికెట్ ధర రూ.75 ఉండేది. దాన్ని డీజిల్ సెస్ పేరుతో ఒకసారి రూ.85కి, ఆ తర్వాత మళ్లీ రూ.90కి పెంచారు. రెండు వైపుల టికెట్ ఒకేసారి తీసుకుంటే రూ.160కి ఇస్తున్నారు.

**ఒక కుటుంబానికి కనీస ఖర్చు రూ.17వేల పైమాటే!**

నలుగురు సభ్యులున్న ఒక కుటుంబం గుడివాడ నుంచి బస్సులో తిరుమల వెళ్లి, నారాయణగిరి అతిథి గృహంలో రెండు రోజులు బసచేసి శ్రీవారిని దర్శించుకుని రావాలంటే కనీస వ్యయం రూ.17వేలవుతుంది. తిరుమలకు వెళ్లినవారు రెండు రోజులు ఉండాలనుకుంటే.. మొదట ఒకరోజుకు గది కేటాయించి తర్వాత మరో రోజుకు పొడిగిస్తారు. ఒకరోజు దాటాక ఒక గంట ఉన్నా, రెండు గంటలున్నా మొత్తం రోజుకు అద్దె కట్టాలి. ఇదివరకు నారాయణగిరి అతిథి గృహంలో రెండు రోజులున్నా అద్దె రూ.300 అయ్యేది. పెంచిన ధరల ప్రకారం రూ.3,400 అవుతుంది.

కొండపై ఉన్నప్పుడు తితిదే నిత్యాన్న దానంలో ఉచితంగా భోజనం చేస్తే... భోజనాల ఖర్చు తగ్గుతుంది. స్థానికంగా ఎక్కడికీ తిరగకపోతే ఆ ఖర్చూ తగ్గుతుంది.

ఆ కుటుంబానికి గతానికీ ఇప్పటికీ అతిథి గృహం ధరలు, ఆర్టీసీ ఛార్జీలు, ప్రసాదం ధరలు పెరగడంవల్ల అదనంగా పడే భారం సుమారు రూ.5 వేలు.

## ఆ రెండు దగ్గుమందులు వాడొద్దు.. హెచ్చరించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ



జెనీవా: భారత్‌లో తయారైన దగ్గుమందుకు ఉజ్బెకిస్థాన్‌లో చిన్నారుల మృతికి సంబంధం ఉందన్న ఆరోపణల నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పందించింది. నోయిడాకు చెందిన మరియన్ బయోటెక్ సంస్థ ఉత్పత్తి చేసిన రెండు దగ్గు మందులను ఉజ్బెకిస్థాన్‌లోని చిన్నారులకు వాడొద్దని హెచ్చరించింది.

'ఈ మరణాల నేపథ్యంలో భారత్‌లోని 'మరియన్ బయోటెక్' తయారు చేసిన దగ్గుమందులను చిన్నారులకు వాడకూడదని సూచిస్తున్నాం. ఆ రెండు దగ్గుమందుల పేర్లు 'అబ్రోనాల్', 'డాక్-1మ్యాక్స్'. ప్రయోగశాలల నివేదిక ప్రకారం.. దగ్గుమందులో పరిమితికి మించి డైఇథిలిన్ గ్లైకాల్, ఇథిలిన్ ఉన్నాయి. ఈ సంస్థ తయారు చేసిన మందులు నాసిరకమైనవి. నాణ్యతా ప్రమాణాలు అందుకోవడంలో విఫలయ్యాయి' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ తన ప్రకటనలో పేర్కొంది.

మరియన్ బయోటెక్ కంపెనీ తయారు చేసిన 'డాక్-1 మాక్స్' సిరప్ తాగిన పిల్లలు తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులతో మరణించినట్లు ఇటీవల ఉజ్బెకిస్థాన్ ఆరోగ్యమంత్రిత్వ శాఖ ఆరోపించింది. 21 మంది పిల్లల్లో 18 మంది చనిపోయారని ప్రకటించింది. కాగా, వైద్యుల సూచన లేకుండా ఎక్కువ మోతాదులో దానిని తీసుకోవడం వల్లే ఇబ్బందులు తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ కంపెనీ 2012లో ఉజ్బెకిస్థాన్‌లో రిజిస్టరు చేయించుకుంది. కొన్ని నెలల క్రితం కూడా ఈ తరహా ఘటన జరిగిన సంగతి తెలిసిందే. హరియాణాలోని సొనెపట్ కేంద్రంగా పనిచేసే 'మైడెన్ ఫార్మా' కంపెనీ ఉత్పత్తిచేసిన సిరప్‌లు వినియోగించి గాంబియా దేశంలో 66 మంది చిన్నారులు మృత్యువాత పడ్డారు.

## శబరిమల 'అరవణ' ప్రసాదం విక్రయాలు నిలిపివేత

శబరిమల అరవణ ప్రసాదంలో వినియోగించే యాలకుల్లో మోతాదుకు మించి రసాయనాలు ఉన్నట్లు ఆహార భద్రతా, ప్రమాణ ప్రాధికార సంస్థ నివేదిక ఇచ్చింది. దీంతో ఈ ప్రసాదం విక్రయాలను నిలిపివేయాలని కోర్టు ఆదేశించింది.కోచి: శబరిమల ఆలయంలో పవిత్ర 'అరవణ ప్రసాదం' విక్రయాలు నిలిచిపోయాయి. ఈ ప్రసాదం తయారీ, అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని కేరళ హైకోర్టు బుధవారం ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డును ఆదేశించింది. దీనిలో ఉపయోగించే యాలకుల్లో పరిమితికి మించి రసాయనాలు వినియోగించారన్న నివేదిక ఆధారంగా హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని లేకుండా తయారు చేసిన ప్రసాదం విక్రయించుకోవచ్చని న్యాయస్థానం సూచించింది.

అరవణ ప్రసాదంలో వినియోగించే యాలకులను ట్రావెన్‌కోర్ బోర్డు అంతకుముందు అయ్యప్ప స్పైసెస్ అనే కంపెనీ నుంచి కొనుగోలు చేసింది. అయితే, 2022-23 సీజన్‌లో ఈ యాలకుల కాంట్రాక్టును కొల్లాంకు చెందిన ఓ సప్లయర్‌కు బోర్డు అక్రమంగా అప్పగించిందని అయ్యప్ప స్పైసెస్ కంపెనీ ఆరోపించింది. ఈ క్రమంలోనే యాలకుల నాణ్యతపై ఈ కంపెనీ ఫిర్యాదు చేయడంతో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లాబొరేటరీలో పరీక్షించారు. ఈ యాలకులు అసురక్షితమైనవిగా తేలాయి. కొల్లాం కంపెనీ సప్లయ్ చేసిన వాటిల్లో 14 రకాల రసాయనాలు మోతాదుకు మించి ఉన్నాయని ఎఫ్ఎస్-ఎస్ఏఐ నివేదిక ఇచ్చింది.

అనంతరం ఈ వ్యవహారం హైకోర్టుకు చేరింది. ఈ క్రమంలోనే విచారణ చేపట్టిన ధర్మాసనం.. ప్రసాదం విక్రయాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. "అరవణ తయారీలో వినియోగించే యాలకుల మొత్తం చాలా తక్కువే అయినప్పటికీ.. నాణ్యత లేని, అసురక్షితమైన పదార్థాలను ఉపయోగించడం సరైంది కాదు. అలాంటి వాటితో తయారైన ప్రసాదాలను బోర్డు విక్రయించకూడదు. ఇలాంటి పరిస్థితుల్లో అరవణ ప్రసాదాన్ని భక్తులకు అమ్మకుండా ట్రావెన్‌కోర్ బోర్డుకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తున్నాం. ఎట్టిపరిస్థితుల్లోనూ దీన్ని విక్రయించకుండా ఫుడ్ సేఫ్టీ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలి" అని కోర్టు స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను జనవరి 13వ తేదీకి వాయిదా వేసింది.

కోర్టు తీర్పు నేపథ్యంలో ఈ ప్రసాదం విక్రయాలు నిలిచిపోయాయి. అయితే, యాలకులు లేకుండా చేసిన ప్రసాదం లేదా ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు చేసిన యాలకులతో తయారుచేసిన ప్రసాదాన్ని విక్రయించుకోవచ్చని కోర్టు.. దేవస్థానం బోర్డును సూచించింది.

## వైద్యుల నిర్వాకం.. సర్జరీ ప్రారంభించి మావల్ల కాదని మధ్యలోనే ఆపేశారు

**చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో ఘటన**

చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల నిర్వాకం నివ్వెరపోయేలా చేసింది. వృద్ధురాలి కాలుకు జరుగుతున్న చికిత్సను మధ్యలోనే ఆపారు. యాదమరి మండలం దళవాయిపల్లికి చెందిన పుష్పమ్మ(62) గతేడాది డిసెంబరు 31న ఇంట్లో జారిపడి తొడ ఎముక వద్ద గట్టిగా తగలడంతో కుటుంబ సభ్యులు ఈ నెల నాలుగో తేదీన చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి బీపీ, షుగర్ పరీక్షలు చేసి కొద్దిరోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు.


విరిగిన ఎముక ఎలా ఉందో తెలుసుకునేందుకు ఎక్స్‌రే తీయాలని చెప్పి ప్రైవేటు ఎక్స్‌రే ప్లాంటుకు రాశారు. ఎక్స్‌రే తీసుకురాగా పరిశీలించి వైద్యులు శస్త్రచికిత్స చేయాలని చెప్పి తేదీ సైతం చెప్పారు. తుదిగా వృద్ధురాలిని ఆపరేషన్ గదికి తీసుకెళ్లాక.. పలు కారణాలు చెప్పి వాయిదా వేసి బుధవారం శస్త్రచికిత్స ప్రారంభించి మధ్యలోనే ఆపేశారు. తొడ భాగాన్ని కోసిన వైద్యులు మధ్యలోనే కుట్లు వేసి.. స్థానికంగా చికిత్స చేయలేమని, వేరే ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. బాధితులు ప్రశ్నిస్తే ఎముకలు గట్టిగా లేవని వైద్యులు చెప్పడంతో వారు ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. తాను సంబంధిత వైద్యులతో మాట్లాడతానని, న్యాయం చేస్తానని సూపరింటెండెంట్ హామీ ఇచ్చారు. ఆపై బాధితురాలిని ఆస్పత్రి వార్డులో వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు.

## అంటు వ్యాధులు కాని వ్యాధులపై అవగాహన కల్పించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రక్త పోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధుల నియంత్రణ లక్ష్యంగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా అత్యవసర కేసులను ఆసుపత్రిలో చికిత్స, మెరుగైన వైద్యంకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రికి శత శాతం తరలించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలల్లో నాడు నేడు పనుల తనిఖీలో భాగంగా జగనన్న గోరుముద్ద పథకం నాణ్యతతో పాటు విద్యుత్, మరుగుదొడ్లు సౌకర్యం , విద్యా బోధన, పరిశీలించాలని అన్నారు. సంవత్సరం లోపు వయస్సు గల శిశువుల నమోదును స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు చేపట్టాలని అన్నారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో టీనేజ్ గర్భిణీలు, రక్త హీనత లోపం ఉన్నవారిని, వారం రోజుల ముందు ప్రసవ సమయం ఉన్న వారిని ఏ ఎన్ ఎమ్, గ్రామ సచివాలయ మహిళా పోలీస్ ల ద్వారా గుర్తించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రక్తహీనత ఉన్న మహిళ లకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్ఠికాహారం అందించి హిమోగ్లోబిన్ శాతం పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఐరన్ ఫోలిక్ మాత్రలు అందిస్తున్నామనితెలిపారు. ఎన్ సీడీ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. అమృత్ సరోవర్ కార్యక్రమం క్రింద చెరువు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, ఐ టి డి ఎ పి. ఓ విష్ణు చరణ్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా,బి.జగన్నాథం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా సర్వే, భూ రికార్డుల శాఖ అధికారి రాజ్ కుమార్, జిల్లా వృత్తి విద్యా అధికారి మంజులా వీణా, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.డి.వి.రమణ,జిల్లా పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, చీఫ్ ప్లానింగ్ అధికారి పి.వీర రాజు, ఇంచార్జి జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి కె.విజయ గౌరీ,కార్యాలయ పరిపాలనాధికారి ఉమా మహేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## 'యువశక్తి'.. ఓటు బ్యాంకుగా మారేనా...?



అమరావతి: ఏపీలో అన్ని కీలక పార్టీలూ జపిస్తున్న ఏకైక మంత్రం యువశక్తి. దేశంలో యువ శక్తి పెరిగిందని.. దీనిని రాజకీయంగా వాడుకోవాలని.. ఒకవైపు టీడీపీ ప్రయత్నాలు చేస్తోంది. ఆది నుంచి కూడా చంద్రబాబు యువతకు పెద్దపీట వేస్తానని చెబుతున్నారు. అంతేకాదు.. పార్టీ పదవుల్లోనూ 33 శాతం వారికి కేటాయిస్తాననని చెప్పారు. అయితే.. దీనిని ఎంతవరకు ? అమలు చేశారనేది పక్కన పెడితే.. యువతకు మాత్రం పెద్దపీట వేస్తానని చెబుతున్నారు.ఇక ఇప్పుడు పవన్ కూడా ఇదే ఫార్ములాను ఎంచుకున్నారు. యువతకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపా రు.. ఈ క్రమంలోనే శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువశక్తి పేరిట భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. అయితే.. యువ శక్తికి కొదవలేని మాట వాస్తవమే అయినా.. సభలు సమావేశాలకు వారు వస్తున్నది కూడా నిజమే అయినా.. వారిని ఓటు బ్యాంకుగా మార్చడంలో ఈ పార్టీలు విఫలమవుతున్నాయి.ఉదాహరణకు గత ఎన్నికల్లో యువత పెద్దగా ఓటు వేయలేదు. గ్రామీణ ప్రాంతంలోనే ఎక్కువగా ఓట్లు పడ్డాయి. అది కూడా పెద్దలు వయోవృద్ధులు మాత్రమే ఓటు వేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూడా యువత అదే పంథాలో ఉంటుందని మేధావులు చెబుతున్నారు. యువశక్తి ఉన్నప్పటికీ.. రాజకీయాల వైపు మొగ్గు చూపుతున్న వారు చాలా తక్కువ. వారిలోనూ ఓటు వేస్తున్నవారు ఇంకా తక్కువగా ఉంది.ఈ నేపథ్యంలో యువ శక్తిని ఓటు బ్యాంకుగా మార్చుకునే ప్రయత్నాలు చేసే వరకు పార్టీలకు ప్రయోజనం ఉండదని అంటున్నారు. ఈ నేపథ్యంలో పార్టీలు యువతను ఓటు బ్యాంకుగా మార్చే ప్రయత్నాలు సాగాల్సిన అవసరం ఉందని ఆ దిశగా పవన్ వంటి వారు ప్రయత్నాలు చేయాలని సూచిస్తున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి.

## పెదరెల్లివీదిలో నాటు సారాపై కార్టన్ సెర్చ్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): 240 లీటర్ల నాటు సారా,200 సారా ప్యాకెట్లు సీజ్, ఒకరు అరెస్ట్ మరియు మరో ఇద్దరిపై కేసు నమోదు పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి. విద్యా సాగర్ వారి ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ డా. ఓ. దిలీప్ కిరణ్ వారి పర్యవేక్షణలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ ఎల్. ఉపేంద్ర ఆధ్వర్యంలో యస్ఐబి మరియు ఏపీఎస్పీ సిబ్బంది సంయుక్తంగా కార్టన్ సెర్చ్ నిర్వహించి పార్వతీపురం మున్సిపాలిటీ పరిధి లో పెదరెల్లి వీదిలో నాటు సారా అమ్మకాలు మరియు నిల్వలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టి 240 లీటర్ల నాటు సారా మరియు 200 నాటు సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసి, మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేయడం జరిగింది.. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్స్ ఎల్. ఉపేంద్ర, సెబ్ సిబ్బంది మరియు ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలమాంబ ఆలయ నూతన కమిటీ త్వరలో ఏర్పాటు



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ తొమ్మిదో వార్డు, సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత పోలమాంబ అమ్మవారి ఆలయ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు ఆలయ ధర్మకర్త కంచు మూర్తి నాగరాజు సన్నాహాలు చేస్తున్నారు. గత కమిటీ కాలపరిమితి ముగిసినందున నూతన కమిటీ ఏర్పాట్లకు సంక్రాంతి పండుగ తర్వాత ఎస్.జి యూత్ సభ్యులు, కొండ ప్రాంత గ్రామ సంఘాలు, గ్రామ పెద్దలు నిర్ణయాలతో కొత్త కమిటీ ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

అందరి నిర్ణయాలు అభిప్రాయాలు బట్టి ఈ కమిటీని ఏర్పాటు చేస్తామని, అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# చలికాలంలో కీళ్ళనొప్పులు తగ్గేందుకు ఇలా చేయండి



చలికాలంలో కీళ్ళ నొప్పులు పెరగడానికి కారణం..

చలికాలంలో కీళ్ళ నొప్పులు రావడానికి ప్రధాన కారణాలలో సూర్యరశ్మి తగ్గడం, విటమిన్ డి తగ్గి సమస్య వస్తుంది. విటమిన్ డి కీళ్ళు, ఎముకలు, కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడుతుంది. అందువల్ల, చలికాలంలో విటమిన్ డి స్థాయిలు సమస్యను పెంచుతాయి.

చలికాలంలో ఉష్ణోగ్రత తగ్గుదల కారణంగా కీళ్ళలో నొప్పిని పెంచుతుంది. వీటిని మరింత సున్నితంగా చేస్తుంది. కండరాలు, స్నాయువులు స్టిఫ్‌గా మారి నిష్క్రియాత్మకత కారణంగా కీళ్ళలో చలనం లేకుండా పోతుంది. పోషక ద్రవాల ప్రసరణను అడ్డుకుంటుంది. ఈ కారకాలన్నీ కలిసి ఇబ్బంది, స్టిఫ్‌నెస్, ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా మార్నింగ్ రెస్ట్ తర్వాత ఎక్కవ సమస్యగా ఉంటుంది.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే..**

**శారీరకంగా చురుగ్గా ఉండడం..**

చలికాలంలో వర్కౌట్ కోసం బయటకు వెళ్ళడం ఎంత కష్టంగా అనిపించినా వెళ్ళడం మంచిది. మీరు రెగ్యులర్‌గా వర్కౌట్ చేయడం వల్ల కీళ్ళకి మంచిది. అదనంగా రక్తప్రవాహం ఉంటుంది. జాయింట్ లూబ్రికేషన్‌లో సాయపడుతుంది. వర్కౌట్ చేయడం వల్ల మీ కీళ్ళకు మాత్రమే మేలు జరగదు. ఇది మీ మొత్తం శారీరక, మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.

**బరువు కంట్రోల్ చేసుకోవడం..**

చలికాలంలో వర్కౌట్ చేయని కారణంగా బరువు మీ కంట్రోల్‌లో ఉండదు. దీనికి తోడ వేడిగా ఉండేందుకు స్నాక్స్, టీలు, కాఫీలు తీసుకోవడం వల్ల అధిక పెరిగే అవకాశం ఉంటంది. కాబట్టి, ఇలాంటి వాటి వల్ల ఈజీగా బరువు పెరుగుతారు. పెరిగిన బరువు కారణంగా కీళ్ళ నొప్పులు పెరుగుతాయి. అందుకే బరువు పెరగకుండా చూసుకోవాలి. తినే ఆహారంలో మార్పులు చేసుకోండి. బయటికి వెళ్ళి వర్కౌట్ చేయడం కష్టంగా అనిపిస్తే ఇంట్లోనే నడవడం, యోగాసనాలు ట్రై చేయండి. బరువుని ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండండి.

**హీటింగ్ ప్యాడ్స్..**

అదే విదంగా కీళ్ళ నొప్పులు ఎక్కువగా ఉన్నప్పుడు చాలా మంది హీటింగ్ ప్యాడ్స్, వేడి నీటి బాటిల్స్ ఆ ప్రాంతంలో పెడుతుంటారు. దీని వల్ల కాస్తా రిలీఫ్‌గానే ఉంటుంది. అయితే, షుగర్ ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే హీటింగ్ ప్యాడ్స్ ఎక్కవ సమయం ఉంచొద్దు. డాక్టర్ సలహా ప్రకారం మాత్రమే వీటిని వాడాలని గుర్తుపెట్టుకోండి.

**వెచ్చగా ఉండేందుకు..**

చలికాలం, చల్లని వాతావరణం, తక్కువ ఉష్ణోగ్రతలు ఈ సీజన్‌లో మీకు కీళ్ళ నొప్పులు ఎందుకు వస్తాయనేదే ప్రధాన సమస్య. కాబట్టి, వెచ్చగా ఉండటం సమస్యకు స్పష్టమైన పరిష్కారాలలో ఒకటి. బట్టలు పొరలుపొరలుగా ఉండేవి వేసుకోవడం మంచిది. మీ కీళ్ళు చల్లదనాన్ని నుంచి కాపాడుకోవాలి. మీరు ఎలక్ట్రిక్ హీటర్‌తో మీ రూమ్‌లను వేడి చేసేందుకు ప్రయత్నించండి.

**ఇంట్లోనూ వెచ్చగా..**

చలికాలంలో ఇంట్లో వాతావరణం చల్లగా ఉంటుంది. ఇలా కాకుండా వెచ్చగా ఉండేలా చూసుకోండి. తలుపులు, కిటికీలు మూసి పెట్టండి. లోపలికి గాలిని చొరనివ్వకుండా చూసుకుండి. మీకు ఏ టెంపరేచర్ బాగుందో అలా మార్చుకునేలా చూడండి. ఎక్కడినుంచైనా చల్లగాలి వస్తుంటే దానిని మూసే ప్రయత్నం చేయండి.

**హైడ్రేటెడ్‌గా ఉండడం, సమతుల్య ఆహారం..**

అలసట, కండరాల నొప్పి.. డీహైడ్రేషన్ కారణంగా వస్తాయి. ఎముకలు, కీళ్ళ ఆరోగ్యానికి ఎముకలకి అవసరమైన కాల్షియం, విటమిన్ డి వంటి అవసరమైన పోషకాలు, ఖనిజాలను తగినంతగా కలిగి ఉన్న ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారాన్ని మీరు తినాలి. కార్బోహైడ్రేట్స్, ప్రాసెస్ చేసిన ఫుడ్స్‌కి దూరంగా ఉండాలని సలహా ఇస్తున్నారు. ఉప్పు, చక్కెరలకు దూరంగా ఉండాలి. మీ ఫుడ్ మీకు తగినంత కాల్షియం, విటమిన్ డిని అందించడం లేదని నిపుణులు చెబుతున్నారు. వీటి బదులు ఏం తింటే మంచిది. ఏయే ఫుడ్స్ మీ ఆరోగ్యానికి మేలు చేస్తాయో డాక్టర్‌ని అడిగి తెలుసుకుని మీ డైట్‌లో ఆ మార్పులు చేసుకోండి.

# ముప్ఫై దాటిన తర్వాత.. ఆడవాళ్లు కచ్చితంగా ఈ సప్లిమెంట్స్ తీసుకోవాలి



ముప్పై ఏళ్ల దాటిన తర్వాత.. పురుషులలో, మహిళలో హార్మోన్లు క్షీణించడం ప్రారంభమవుతుంది. గర్భధారణ, నెలసరి వంటి కారణాల వల్ల.. మగవారి కంటే ఆడవారిలో శరీరక మార్పులు ఎక్కువగా కనిపిస్తుంటాయి. ముప్ఫై ఏళ్ల దాటిన తర్వాత.. మహిళల పీరియడ్స్ నియంత్రించే.. ఈస్ట్రోజన్ ఉత్పత్తి బాగా క్షీణించడం ప్రారంభమవుతుంది. 35, సంవత్సరాలు దాటిన తర్వాత.. గణనీయంగా పడిపోతుంది. మహిళల్లో దాని ప్రభావం కారణంగా.. ఊబకాయం, లైంగిక కోరికలు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఈ వయసులో.. హార్మోన్ మార్పుల వల్ల కలిగే పరిణామాలు తగ్గించడానికి, మహిళలు కొన్ని రకాల విటమిన్ సప్లిమెంట్లు తీసుకోవాలని ప్రముఖ హెూమియోపతి వైద్యురాలు స్మితా భోయిర్ పాటిల్ అన్నారు. ఈ సప్లిమెంట్లు హార్మన్, థైరాయిడ్ అసమతుల్యతలను సరిచేస్తాయని అన్నారు. సప్లిమెంట్స్ పీరియడ్స్, డెలివరీ వల్ల కలిగే రక్తహీనతను నిరోధించడానికి సహాయపడతాయని వివరించారు. ఒత్తిడి, బర్త్ కంట్రోల్ పిల్స్ కారణంగా వచ్చే సైడ్ ఎఫెక్ట్స్‌ను ఈ సప్లిమెంట్స్ నిరోధిస్తాయి.

**సప్లిమెంట్స్**

**విటమిన్ బీ..** బీ గ్రూప్ విటమిన్లు శరీరంలోని అనేక ప్రక్రియలకు సహాయపడతాయి. బీ విటమిన్లు మనకు తగిన శక్తిని అందించడానికి సహాయపడతాయి. డిప్రెషన్‌ను దూరం చేయడానికి, మానసిక స్థితిని మెరుగుపరచడానికి ఈ విటమిన్లు తోడ్పడతాయి. విటమిన్ బి సప్లిమెంట్స్ తీసుకోవడం వల్ల మహిళల్లో మానసిక రుగ్మతులు దూరం అవుతాయి.

విటమిన్ D3 + k2: విటమిన్ D3 నిజానికి శరీరంలోని పోషకం కంటే హార్మోన్ లాగా పనిచేస్తుంది. మన బాడీ కాల్షియం శోషించడానికి విటమిన్ D, K2 చాలా ముఖ్యం. విటమిన్ D లోపం కారణంగా కొన్ని క్యాన్సర్లు, ఆటో ఇమ్యూన్ డిస్‌ఆర్డర్స్, మానసిక రుగ్మతుల ముప్పు పెరుగుతుంది. విటమిన్ D3 + K2 ప్రతి రోజు 600-800 IU మొత్తంలో అవసరం.

**ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్..** మన శరీరం ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్‌ను సొంతంగా తయారు చేసుకోలేదు. దాన్ని మన ఆహారం, సప్లిమెంట్స్ ద్వారా మాత్రమే తీసుకోగలం. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ నిరాశ, అందోళనను తగ్గించడానికి సహాయపడుతుంది. కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గుండె సమస్యల ముప్పును తగ్గిస్తుంది. మెటబాలిక్ సిండ్రోమ్ లక్షణాలను తగ్గించడానికి, దీర్ఘకాలిక ఇన్ఫ్లమేషన్‌తో పోరాడటానికి సహాయపడుతుందని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. ప్రతిరోజు శరీరానికి 1.59 గ్రాముల ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అవసరం.

**మెగ్నీషియం..** మెగ్నీషియం మన శరీరానికి ఎంతో ముఖ్యమైన ఖనిజం. మన బాడీ.. 300 కంటే ఎక్కువ శారీరక ప్రక్రియలకు కోఫాక్టర్‌గా మెగ్నీషియంపై ఆధారపడుతుంది. మెగ్నీషియం లోపం ఉన్న వ్యక్తులు కండరాల తిమ్మిరి, , అలసట, మానసిక రుగ్మతలు, హైపర్‌టెన్షన్, వికారం, కండాల బలహీనత వంటి సమస్యలతో బాధపడతారు. మన శరీరానికి ప్రతి రోజు 320-400 mg మెగ్నీషియం అవసరం.

# చలికాలంలో పురుషులు తప్పనిసరిగా అనుసరించాల్సినది!



శీతాకాలం అందరికీ ఇష్టమైన సీజన్. ముఖ్యంగా పురుషులకు ఇష్టమైన కాలం. ఎందుకంటే చెమట పట్టదు. ఇది చాలదా? కానీ వేసవిలో కంటే చలికాలంలో శరీరం అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటారు. వెంటనే ప్రతి ఒక్కరూ పొడి చర్మం గురించి ఆలోచిస్తారు. కానీ, అంతకంటే పెద్ద సమస్య తలెత్తుతుంది. అదే, జుట్టు సమస్య.

వెంట్రుకలు లేకపోవడం ఒక సమస్య అయితే, ఉన్న జుట్టును కాపాడుకోవడం చాలా కష్టమైన పని. సాధారణంగా, ఇతర సీజన్లలో కంటే శీతాకాలంలో జుట్టు పొడిబారడం మరియు దురద ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యలను విస్మరించడం పెద్ద పరిణామాలకు దారి తీస్తుంది.

తల నుంచి పాదాల వరకు తగిన జాగ్రత్తలు తీసుకునే వారు స్త్రీలు. నిజమే, పురుషులు తమ ముఖం గురించి పట్టించుకోరు, కానీ వారి జుట్టు కోసం శ్రద్ధ వహిస్తారు. అయితే, ఈ చిట్కాలను అనుసరించడం చాలా ముఖ్యం. లేదంటే, మీరు మీ జుట్టును ఎక్కువ కోల్పోతారు. ఇది తక్కువ జుట్టు కోసం తక్కువ నిర్వహణ ఆలోచనకు వస్తుంది. విపరీతమైన చలిలో జుట్టును రక్షించడంలో వైఫల్యం చాలా ప్రమాదకరం. రోజూ ఇలా చెయ్యాలని నేను అనడం లేదు. చలికాలంలో ఈ చిట్కాలను సరిగ్గా పాటించి ఆరోగ్యకరమైన మరియు అందమైన జుట్టును పొందమని నేను మీకు చెబుతున్నాను.

మీ షాంపూ సమస్య కావచ్చు జుట్టు విషయానికొస్తే, నేరుగా ఉపయోగించాలంటే షాంపూ మాత్రమే మార్గం. మీరు ఉపయోగించే షాంపూ యొక్క రసాయన స్థాయి చాలా ముఖ్యం. తేలికపాటి షాంపూని ఉపయోగించడం ఉత్తమం. ఎందుకంటే కఠినమైన షాంపూ మీ తలకు హాని కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన తల చర్మం ఆరోగ్యవంతమైన జుట్టుకు పునాది. కాబట్టి, ఆర్గానిక్ మరియు తేలికపాటి షాంపూని ఎంచుకోండి.

నూనె రాసుకోవడం తప్పనిసరి స్కాల్ప్ కూడా చర్మం లాంటిదే. చలికాలంలో చర్మం ఎలా పొడిబారిపోతుందో, అలాగే స్కాల్ప్ కూడా అలాగే ఉంటుంది. అందువల్ల, స్కాల్ప్‌ను తేమగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇలా చేయడం వల్ల జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అది కొబ్బరి నూనె, ఆలివ్ నూనె లేదా బాదం నూనె కావచ్చు, మీ తలకు మసాజ్ చేయండి మరియు మీ జుట్టులో తేడాను చూడటానికి కొన్ని గంటల తర్వాత తలస్నానం చేయండి.

హెయిర్ డ్రైయర్ వద్దు తల స్నానం చేయడం సులభం అయితే, జుట్టు ఆరబెట్టడం ప్రతి ఒక్కరికీ కష్టమైన పనిగా మారింది. తడి జుట్టును ఆరబెట్టడానికి హెయిర్ డ్రయ్యర్ ఉపయోగించని వారు ఉండరని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అలా చేయవద్దని నా విన్నపం. ఇది మీ జుట్టును పాడుచేయడమే కాకుండా, తలపై అధిక వేడి కూడా దురదను కలిగిస్తుంది. ఇంకా. ఇది జుట్టు యొక్క మూలాలను ప్రభావితం చేస్తుంది మరియు జుట్టు రాలడాన్ని పెంచుతుంది.

కండీషనర్ ఉపయోగించండి తలస్నానం చేసిన తర్వాత జుట్టుకు కండీషనర్ అప్లై చేయడం జుట్టుకు రక్షణ కవచాన్ని సృష్టించినట్లే. ఇది మీ జుట్టులో తేమను నిలుపుకుంటుంది మరియు అన్ని సమస్యల నుండి కాపాడుతుంది. మీరు షాంపూ చేసిన ప్రతిసారీ కండీషనర్ ఉపయోగించడం మర్చిపోవద్దు.

టోపీ ధరించడం మంచిది టోపీ పెట్టుకోవడం అందం, స్టైల్ కోసమే కాదు. విపరీతమైన చలి నుండి కూడా, పని ప్రదేశంలో AC గాలి సూర్యుని UV కిరణాల వంటి వివిధ సమస్యల నుండి జుట్టును రక్షిస్తుంది. కాబట్టి బయటకు వెళ్లేటప్పుడు టోపీ పెట్టుకోవడం మర్చిపోవద్దు.

హెయిర్ జెల్ కోసం టాటా చెప్పండి.. మీరు రోజూ జెల్‌లను ఉపయోగించడం అలవాటు చేసుకున్నారా? కాబట్టి ముందు దీన్ని ఆపండి. స్టైలింగ్ జెల్ జుట్టులోని తేమను తొలగిస్తుంది మరియు పొడిగా అనిపించేలా చేస్తుంది, ఇది అనేక సమస్యలకు పునాది వేస్తుంది. ఇంకా. ఈ చలికాలంలో ఇలా చేయడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతుంది. కాబట్టి, ప్రతిరోజూ జెల్ వాడటం మానేసి, మీ జుట్టుకు కొంత విశ్రాంతి ఇవ్వండి.

జుట్టు ట్రిమ్ చేసుకోవచ్చు.. పురుషులపై చిన్న మొత్తంలో జుట్టు కూడా సమస్యలను కలిగిస్తుంది. ఒకవేళ ఆ జుట్టు కూడా సమస్య అయితే, ట్రిమ్ చేసుకోవడం ఉత్తమం. ఎందుకంటే ఇలా చేస్తే జుట్టు ఊడిపోకుండా, మెయింటెనెన్స్ సులువుగా ఉంటుంది.

అవసరమైన పోషకాలను తీసుకోవాలి చలికాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన ఆహారం తినండి మరియు పుష్కలంగా నీరు త్రాగండి. ముఖ్యంగా చలికాలంలో ఫాస్ట్ ఫుడ్ , అధిక నూనె, చక్కెర ఎక్కువగా తీసుకోవడం తగ్గించాలి. ఇలా తినడం వల్ల జుట్టుకే కాదు శరీరం మొత్తానికి కూడా మేలు జరుగుతుంది.

# ఉదయాన్నే ఈ బ్రేక్‌ఫాస్ట్ తింటే ఇన్ఫెక్షన్లు దూరమవుతాయట



**పాన్‌కేక్స్..** టేస్టీగా ఉండే ఈ బ్రేక్‌ఫాస్ట్ కడుపుకి మంచి ఫీలింగ్‌ని ఇస్తుంది. ఫ్రూట్స్‌తో కలిపి తీసుకోవచ్చు. వీటిని చాలా మంది హెల్దీ హెూల్ గ్రెయిన్ పిండితో తయారు చేసుకుని తీసుకోవచ్చు. రెగ్యులర్ పాన్ కేక్స్ తేనె, మాపుల్ సిరప్ ఇలా తియ్యగా ఉండే పదార్థాలతో చేస్తుంటారు. ఇవి బరువు పెరగడానికి కారణమవుతాయి. అందుకే వాటి బదులు మీరు హెూల్ గ్రెయిన్ పిండితో ప్రిపేర్ చేసుకోవడం, వీటితో పాటు సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవడం మంచిది.

**ఓట్స్..** చలికాలంలో వెచ్చగా ఉంచేందుకు డ్రై ఫ్రూట్ బెస్ట్ ఆప్షన్. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవాలి. అందుకే మీరు ఉదయాన్నే ఓట్మీల్‌లో వీటిని యాడ్ చేసుకుని తీసుకోవచ్చు. సాధారణంగా డ్రైఫ్రూట్స్‌లో ప్రోటీన్స్, విటమిన్స్, డైటరీ ఫైబర్, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. ఇక ఓట్స్‌ని మనకు నచ్చినవిధంగా తీసుకోవచ్చు. ఇందులో తియ్యగా ఉండేందుకు స్వీట్‌పొటాటో, ఫ్రూట్స్, బాదం పాలు, ఖర్జూరాలను యాడ్ చేస్తే సరి మీ టేస్టీ అండ్ హెల్దీ బ్రేక్‌ఫాస్ట్ రెడీ. మీరు ట్రై చేయండి..

**ఎగ్ వైట్స్..** గుడ్డులోని తెల్లసొన ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే అందరూ వీటిని ఎక్కువగా తీసుకుంటారు. అయితే, వాతావరణాన్ని బట్టి వీటి రకరకాలుగా వండుతారు. ఎన్నో పోషకాలతో నిండి ఉన్న ఎగ్ వైట్స్ చల్లని వాతావరణంలో ఆరోగ్యాన్నిస్తాయి. సాధారణంగా చలికాలంలో వేధించి జలుబు, ఫ్లూలని దూరం చేసే జింక్ ఈ ఎగ్ వైట్స్‌లో ఉంటాయి. వీటితో పాటు ఇమ్యూనిటీ మిమ్మల్ని ఎన్నో ఇన్ఫెక్షన్లకి దూరంగా ఉండేలా చేస్తుంది. వీటిని తయారు చేసుకునేటప్పుడు పెప్పర్ పొడర్ యాడ్ చేయండి.

**పాలక్ పరాఠా..** పాలకూరలో చలికాలంలో తీసుకోవాల్సిన మరో ముఖ్యమైన ఆహారం. దీనిని మీరు బ్రేక్‌ఫాస్ట్‌లో యాడ్ చేసుకుంటే చాలండి బాబు రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం. పాలకూరలో ఐరన్, ఇతర పోషకాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే దీనిని బ్రేక్‌ఫాస్ట్‌లో పరాఠాలు, లేదా ఆమ్లెట్స్‌లో ఈ ఆకుకూరలు వేసుకోండి. దీనికి బటర్ యాడ్ చేస్తే చాలు నెక్స్ లెవల్ అంతే. అది కొద్దిగా మాత్రమేనండి.

**సీజనల్ ఫ్రూట్స్..** చలికాలంలో వచ్చే జలుబు వంటి సమస్యల్ని దూరం చేసేందుకు కివీస్, రేగు పండ్లు, బొప్పాయి, దానిమ్మ వంటి సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవడం మంచిది. ఇవి మిమ్మల్ని వెచ్చగా ఉంచుతాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ బి, విటమిన్ ఎ, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అరటిపండ్లు, కొబ్బరి, యాపిల్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి. వీటిని అలానే తీసుకోవడం, స్మూతీలు చేసుకుని తాగి తీసుకోవడం వల్ల చల్లని ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సాయపడతాయి. వీటిని ఫ్రూట్ సలాడ్‌లా చేసుకుని తీసుకోవచ్చు. ఈ ముక్కలపై పెప్పర్ పొడర్ అయినా చల్లి తీసుకోవచ్చు. దీని వల్ల మనం వెచ్చగా ఉండేందుకు హెల్ప్ అవుతుంది.

# సంక్రాంతి పండుగకు నువ్వులు, బెల్లం ఎందుకు ఉపయోగిస్తారు?





సంవత్సరంలో మొదటి పండుగగా పిలువబడే సంక్రాంతిని దక్షిణ భారతదేశంలో విభిన్నంగా జరుపుకుంటారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో సంప్రదాయం ప్రకారం సంక్రాంతిని జరుపుకుంటారు.

సంక్రాంతి అంటే సూర్యుడు తన మార్గాన్ని ఒక రాశి నుండి మరో రాశికి మార్చుకునే ప్రక్రియ. జనవరి 14న పండుగను జరుపుకోవడం ద్వారా ఈ ప్రత్యేక మార్పును స్వాగతించబడుతుంది.

తమిళనాడులో రైతులు తమ పంటలను పండించి, పొంగల్‌ను తయారు చేసి పండుగలా పంచుకుంటారు, కేరళలో మకర సంక్రాంతిని శబరిమలలో కనిపించే మకర జ్యోతితో జరుపుకుంటారు. గుజరాత్, మహారాష్ట్రల్లో సంక్రాంతికి గాలి పతంగులు ఎగురవేస్తారు. పంజాబ్ మరియు హర్యానాలలో సంక్రాంతిని లోహరిగా జరుపుకుంటారు.

ఆంధ్ర, కర్ణాటకలో నువ్వులు, బెల్లం ముక్కలను మిక్స్ చేసి స్నేహితులు, బంధువులకు పంచి సంక్రాంతిని ప్రత్యేకంగా జరుపుకుంటారు. పండగ రోజున రైతులు పండించిన ధాన్యాన్ని, చెరకును పక్కవాళ్లకు పంచడం ఆనవాయితీ. అంతే కాకుండా నువ్వుల బెల్లం పంచుకోవడం ద్వారా ఆనందాన్ని పంచుకోవడానికి సంక్రాంతి చిహ్నంగా కూడా భావిస్తారు.

అయితే నువ్వులు బెల్లంతో ఎందుకు పంచుకుంటారు? దీని వెనుక శాస్త్రీయ కారణం కూడా ఉంది. శీతాకాలంలో ఈ చల్లని వాతావరణంలో శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడానికి నువ్వులు సహాయపడతాయని చెబుతారు. మారుతున్న వాతావరణంలో శరీరానికి కావాల్సిన పోషకాలను నువ్వులు అందించడమే దీనికి కారణం.

నువ్వులలో ఉండే ప్రొటీన్ నువ్వులలో ఉండే ప్రొటీన్ కండరాలను బలపరుస్తుంది. జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది. ఇది వాత దోష నివారణలో సహాయపడుతుంది.

నువ్వులతో పాటు వేరుశనగ, కొబ్బరి, బెల్లం, చెరకు, నువ్వులతో పాటు వేరుశనగ, కొబ్బరి, బెల్లం, చెరకు, ఆముదం కూడా పంపిణీ చేస్తారు. ఎందుకంటే పచ్చి శెనగపప్పు, కొబ్బరికాయల్లోని ఆయిల్ కంటెంట్ చర్మానికి మేలు చేస్తుంది, ఆయిల్ కంటెంట్ చర్మాన్ని చలి నుంచి కాపాడుతుంది.

బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి కావాల్సిన పోషకాలను కూడా అందిస్తాయి. ఈ మిశ్రమం శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుందని చెబుతున్నారు.

# అల్లం కాడా గురించి తెలుసా, రోజూ తాగడం వల్ల కలిగే అద్భుత ప్రయోజనలివే



అల్లం ఆయుర్వేదపరంగా అద్భుతమైన ఔషధ గుణాల వేదిక. అల్లం అనేది రుచిని పెంచడమే కాకుండా..పోషక విలువల్ని పెంచడంలో దోహదపడుతుంది. అల్లం స్వభావరీత్యా వేడి కావడంతో చలికాలంలో వినియోగించడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. ఫలితంగా జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధుల్నించి రక్షించుకోవచ్చు.

అంతేకాకుండా ఆల్లంతో ఇమ్యూనిటీ అద్భుతంగా పెరుగుతుంది. దీనికోసం అల్లం కాడా చేసుకుని సేవించాల్సి ఉంటుంది. అల్లం కాడా తాగడం వల్ల శరీరపు ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. అంతేకాకుండా..అల్లం కాడా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దాంతోపాటు మజిల్ పెయిన్ దూరం చేస్తుంది. మరి అల్లం కాడా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.

**అల్లం కాడా తయారీ విధానం :** అల్లం కాడా తయారు చేసేందుకు ముందుగా ఓ గిన్నెలో 2 కప్పుల నీరు తీసుకుని స్టౌవ్‌పై ఉంచాలి. ఇందులో అల్లం, తులసి ఆకులు, 1 దాల్చిన చెక్క ముక్క, కొన్ని నల్ల మిరియాలు వేయాలి. ఆ తరువాత ఇందులో ఒక స్పూన్ తేనె వేసి మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కనీసం 5-7 నిమిషాలు మరిగించాలి. ఆ తరువాత వడకాచి వేడివేడిగా తీసుకోవాలి. రుచి కోసం కొద్దిగా నిమ్మరసం వేసుకోవచ్చు.

**అల్లం కాడాతో కలిగే ప్రయోజనాలు :** అల్లంలో చాలా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మీ శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కలిగే హానిని తొలగిస్తాయి. అందుకే అల్లం కాడా తాగడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరమౌతాయి. దాంతోపాటు గొంతు గరగర కూడా తగ్గుతుంది.

**జీర్ణక్రియ :** అల్లం కాడా తాగడం వల్ల కడుపు సంబంధిత సమస్యలైన మలబద్ధకం, అజీర్తి , కడుపు నొప్పి వంటి సమస్యలు దూరమౌతాయి. వాంతులు వచ్చేట్టున్నా అల్లం కాడాతో తగ్గిపోతుంది.

అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలుండటం వల్ల మజిల్స్ పెయిన్ దూరం చేసేందుకు అల్లం కాడా మంచి ప్రత్యామ్నాయం. వేడినీళ్లలో అల్లం మరిగించి తాగినా ఒంటి నొప్పులు, మజిల్ పెయిన్స్ తగ్గుతాయి.

## పర్యాటకులను ఆకర్షించే రీతిన విశాఖ అభివృద్ధి చేయాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ కేవలం స్థానికులకే పరిమితం కాకుండా పర్యాటకులను కూడా ఆకర్షించే రీతిలో తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని నగర మేయర్ హరి వెంకట కుమారి పిలుపునిచ్చారు. యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకించి జోడిగుళ్ల పాలెం తెన్నేటి పార్కు వద్ద ఆకాష్ బైజుస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన బీచ్ క్లీనింగ్ ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బెలూన్లు ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మెలిగి విశాఖను స్వచ్ఛ సర్వేక్షన్లో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ మేయర్ కే సతీష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. మన పరిసరాల పరిశుభ్రత మన బాధ్యతగా గుర్తించాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఆకాష్ విద్యాసంస్థల రీజనల్ డైరెక్టర్ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకు అందమైన విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి తమ ఆకాష్ విద్యాసంస్థలు ఈ తరహా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. దేశంలో వివిధ తీర ప్రాంతాల్లో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించి సామాజిక చైతన్యాన్ని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా ఆకాష్ విద్యాసంస్థలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ రాజేష్ ఆకాశ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలు పరిశుభ్రం చేశారు.

## సంక్రాంతి పండుగకు కోడిపందాలు, బల్లాటలు నిషేధం.... సిఐ ఈశ్వరరావు



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, బల్లాట, పేకాట మొదలగు కార్యక్రమాలకు అనుమతులు నిషేధమని సిఐ పెదిరెడ్ల ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. రికార్డింగ్ డాన్సులు, అసాంఘిక నృత్యాలు లాంటి కార్యక్రమాలు మండల పరిధిలో ఎక్కడైనా నిర్వహించిన అట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడునని సిఐ హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదాలకు నివారణ చర్యలు



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): రోడ్ ప్రమాదాల నివారణా చర్యలలో బాగంగా గురువారం ట్రాఫిక్ ఎడిసిపి బీచ్ రోడ్, సాగర్ నగర్ జంక్షన్ లో సైన్ బోర్డ్స్, సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేశారు. పోలీస్ సిబ్బందికి ట్రాఫిక్ పై సూచనలు ఇచ్చారు.

## సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు రంగోలీ పోటీలు



ఇలపై రంగుల హరివిల్లులు, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు రంగోలీ పోటీలు. వాజీ ఛానల్ నిర్వహించిన రంగోలి పోటీలు మంత్రముగ్ధులను చేశాయి. రమణులముని వేలి కొసలు తగిలిన ముగ్గు పొడులు మట్టిపైపడి మనోహర చిత్రాలుగా రూపుదిద్దుకున్నాయి. సృజనాత్మకతకు అద్దం పట్టాయి. పల్లె అందాలు, సంక్రాంతి సొగసులు ప్రస్ఫుటమయ్యాయి . ఈరోజు ఆనంద గజపతి ఆడిటోరియం లో వాజీ ఛానల్ నిర్వహించిన రంగోలి పోటీలకు అతిథిగా విచ్చేసిన ప్రముఖ టీవీ, సినీ నటి జ్యోతి రాయ్ ( గుప్పెడంత మనసు ఫేమ్ జగతి) సందడి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ వాతావరణం చూస్తే సంక్రాంతి పండుగ ముందే వచ్చేసిందని పేర్కొన్నారు .ఒక్కో ముగ్గు ముగ్ధమనోహరంగా రూపుదిద్దుకుంది అని రంగురంగులను రంగరించుకుని సరికొత్త కళను ఆవిష్కరించాయి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. వాజీ చానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 27 ఏళ్లుగా భారతీయ సనాతన సాంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో భాగంగా మహిళలను ప్రోత్సహించేందుకు రంగోలీ పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## ధార్మిక సంస్థను వ్యాపార సంస్థగామార్చిన పాలకవర్గం కొణతాల వెంకటరావు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తిరుమలలో చాలా గెస్టుహౌసులు దాతలిచ్చే నిధులతో కట్టిస్తారని కేవలం మెయింటెనెన్స్ మాత్రమే టీటీడీ చూస్తుందని టీటీడీ లాభాపేక్ష సంస్థ కూడా కాదు, కేవలం ధార్మిక సంస్థ మాత్రమేనని,

అలాంటి సంస్థ గత మూడేళ్లుగా చాలా రకాల సేవల రేట్లు పెంచేసిందని టీటీడీ ప్రతిష్ట రోజు రోజుకు మసకబారుతుందని శ్రీవారి సేవా సంస్థ అధ్యక్షులు కొణతాల వెంకటరావు ఘాటుగా మండిపడ్డారు. ప్రసాదాల ధరల నుంచి వసతి సముదాయాల అద్దెల వరకూ చాలా పెంచిందని . ఇప్పుడు మరల పెంచడం దారుణమని పేద భక్తులకు పెను భారం పడుతుందని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. అది కూడా ఏకంగా 150 నుంచి 1500 వరకూ.. అంటే..ఏకంగా 900% పెంపు. దాతలు ఇచ్చే భవనాలు సేవాభావంతో మెయింటినెన్స్ చార్జీలు మాత్రమే కలిపిచార్జీలు వసూలు చేయాలని, కానీ దాని మీద ఇంత స్థాయిలో వ్యాపారం చేస్తున్నారని,

పోనీ, గతంకంటే ఎక్కువ స్థాయి సదుపాయాలో గాని సేవల్లో నాణ్యత పెరిగిందో అని ఆలోచిస్తే, అదేమీ లేదని, క్యూలైన్లలో భక్తులకి ఇంతకుముందు అల్పాహారం, మజ్జిగ వంటివి, చిన్న పిల్లలకు పాలు అందించేవాళ్లు ఇంతకుముందు. ఇప్పుడు అవి కూడా లేవువని వెంకటరావు విమర్శించారు. టీటీడీ ఆస్తులూ, బంగారం, నగదు డిపాజిట్లూ.. అన్నీ లక్షల కోట్లకు పెరుగుతున్నాయి. మరి, ఇప్పుడు ఇంతింత పెంపు దేనికోసం? భక్తులకు పాలకవర్గం అధికార యంత్రాంగం సమాధానం చెప్పాలని వెంకటరావు డిమాండ్ చేశారు.భక్తుల సౌకర్యార్థమే చేసినా వేయికాళ్ల మండపం తొలగించారని తిరుమలకి రావడం మానేశానని గొప్పలు చెప్పుకునే 'ఉద్యమకారులూ', మామూలు కళ్లకి కనపడని.. జరగని తప్పకాలని 'దివ్యదృష్టి'తో చూసి నేలమాళిగలలో ఏముందో, ఏమేం తప్పారో చెప్పగలిగే 'అరాచకం' దీక్షితులూ, 'కురూపి' చిన్న జీయర్ స్వరూపాలూ లాంటి 'నిఖార్సైన' గురువులూ.. ఇంతమంది భక్తి ముసుగులో భక్తినొదిలి రాజకీయ బానిసత్వంలో తరిస్తుంటే, అలాంటి బానిసలని నమ్మే భక్తుల సంఖ్య ఎక్కువుంటే.. ఎవరు మాత్రం ఏం చేయగలమని వెంకటరావు విచారం వ్యక్తపరిచారు. పాపిష్టివాళ్ల పాపాలకి పక్కనోళ్లు మూల్యం చెల్లించక తప్పదని వెంకటరావు హితువు పలికారు.

## 82 వ వార్డులో విస్తృతంగా పర్యటించిన మందపాటి దంపతులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మహావిశాఖ నగరపాలక సంస్థ అనకాపల్లి జోన్ 82 వ వార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత దంపతులు, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి గురువారం పర్యటించారు. నరసింగరావు పేట చవితినివీధిలో మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ 30 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసి, పూర్తి అయిన రహదారులు, కాలువల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా చవితిన వారి వీధి వాసులు ఇబ్బందులు పడుతూ, కోరిన రహదారి కాలువ నిర్మాణాన్ని పూర్తి చేశామని చెప్పారు. స్థానికులు ఎవరికీ ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులను పూర్తి చేసిన సిబ్బంది, సహకరించిన స్థానికులను వారు అభినందించారు. సుదీర్ఘకాలంగా నిర్మా ణానికి నోచుకోని రహదారులు, కాలువ నిర్మాణం పూర్తి చేసినందుకు స్థానికులు ఈ సందర్భంగా వీరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నర్సింగరావు పేట పాత కరెంట్ ఆఫీస్ వీధిలో 27 లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న రహదారులు, కాలువల నిర్మాణ పనులను వారు పరిశీలించారు. స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, నాణ్యతతో నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. వాటి పరిధిలోని రజక వీధి, టెలిఫోన్ ఎక్ఛ్సేంజి వీధుల్లో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అక్కడ నుంచే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. ఏఈ సుమిత్ర, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూండ్రపు సత్తిబాబు, చింతా రాంజీ, చవితిన నూకరాజు, కొన ఉమ, పేలూరు కళ్యాణ్ సతీష్ రెడ్డి, డొంక సత్తిబాబు, ఈదులపాక శివ, బంగారు చంటి, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి



పరవాడ, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన పరవాడ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం మండల తెలుగు యువత అధ్యక్షులు పైల. చిన్న అక్కునాయుడు, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు పైల సన్యాసినాయుడు. సమక్షంలో నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ రాక్షస పాలన గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తేలు చలపతిరావు, ఆటో జానీ ,నరసింగరావు, అప్పారావు , పైడం నాయుడు, ఈశ్వరరావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరసింహారెడ్డి హిట్ కావడం తో బాలయ్య అభిమాన సంఘాలు సంబరాలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): నందమూరి నటసింహం బాలయ్యాబాబు నటించిన వీర సింహారెడ్డితెలుగు చలనచిత్రం పార్వతీపురంలో పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్ సౌందర్య దియేటర్ నర్సిపురం టిబిఆర్ థియేటర్ల వద్ద విడుదల సందర్భంగా పట్టణ నందమూరి అభిమాన సేవా సంఘం అభిమానులు థియేటర్లవద్ద పండగ సంబరాలు ముందుగా జరుపుకున్నారు. దియేటర్లకు అలంకరణ చేసి స్వీట్స్ పంపిణీ చేసుకుంటూ నృత్యాలు చేస్తూ వేడుకలు జరుపుకున్నారు. సినిమా సూపర్ డూపర్ హిట్ అయినందున వారి ఆనందం ఆకాశాన్ని తాకింది. అభిమాన సంఘ అధ్యక్షులు యడ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ సినిమా హిట్ సందర్భంగా సినిమా థియేటర్ యాజమాన్యం, డిస్ట్రిబ్యూటర్స్ ప్రొడ్యూసర్లు సినిమా రంగంలో పనిచేస్తున్న కార్మికులు అందరూ కూడా ఆర్థికంగా అభివృద్ధి చెంది పండగ వాతావరణం పంచుకుంటారని అన్నారు. మిగతా సినిమాలు అన్ని కూడా హిట్ కావాలని తద్వారా ఇండస్ట్రీ ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. సినిమా ఇంత హిట్ చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు అభిమానులకు ప్రేక్షకులకు థియేటర్ యాజమాన్యానికి సిబ్బందికి డిస్ట్రిబ్యూటర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

## క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ టెన్నికోయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా టెన్ని కోయిట్ అసోసియేషన్ నిర్వహణతో 35వ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలబాలికల టెన్ని క్వాయిడ్ పోటీలు అనకాపల్లి జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాల గ్రౌండు లో జరిగిన పోటీలను 81 వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, విశాఖ జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు, వైయస్సార్ పార్టీ యువ నాయకులుదాడి జైవీర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పూజా కార్యక్రమం రాష్ట్ర టెన్ని క్వాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వైడి రామారావు చేతులమీదుగా జరిగింది. ఈ సందర్భంగా దాడి జైవీర్ మాట్లాడుతూ క్రీడాకారులు నైపుణ్యం పెంచుకోవడానికి ఇదే సరైన వయస్సు అని గెలుపు ఓటములను సమాన దృష్టిలో పెట్టుకొని క్రీడల్లో పాల్గొని విజయాలను పొందాలని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనడం వల్లన మంచి భవిష్యత్తు ఉంటుందని ఉద్యోగ, విద్యా అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లక్ష్మీ సౌజన్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవశ్యకత ఎంతైనా క్రీడలు ఆడడం వల్ల చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో పీలా రాంబాబు,ఆంధ్రప్రదేశ్ టెన్ని క్విట్ అసోసియేషన్ కోశాధికారి పి. తవిటయ్య, సంయుక్త కార్యదర్శి కే అరవింద్, కుమార్ రంగస్వామి భాస్కర్ , వ్యాయామ ఉపాధ్యాయులు జి రాజు, ఏ నాగరాజు, అబ్దుల్ రహమాన్, జి కనకారావు, కే రమేష్, ఎం లక్ష్మణరావు, ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమం పూర్తిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ సౌజన్యంతో జరుగుతున్నదని రాష్ట్ర కార్యదర్శి పోటీల కార్యనిర్వాహ కార్యదర్శి కే ఎన్ వి సత్యనారాయణ తెలియజేశారు. ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన మొదటి ఆరుగురు క్రీడాకారులు ఈనెల 22 నుంచి అనకాపల్లిలో జరిగే రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకల సందర్భంగా జరిగే జాతీయ సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొంటారని కేఎన్వి తెలిపారు.




# సిఐడి దాడులలో పచ్చ ముఠా వ్యవహారం బట్టబయలు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రాన్ని ఎన్నివిధాలుగా దోచుకోవాలో దోచుకునీ నేడు నీతీ కబుర్లు చెబుతున్న చంద్రబాబు సిఐడి దాడులల్లో పచ్చ బ్యాచ్ అవినీతి అక్రమాలు బయటపడుతున్నాయనీ రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు నారాయణ విద్యా సంస్థల అధినేత ఇండ్లు, కార్యాలయాలపై సిఐడి దాడుల నేపథ్యంలో ఆమే మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు బంధువులు, పచ్చ బ్యాచ్ కలిసి అతిపెద్ద కుంభకోణానికి పాల్పడ్డారనీ, అమరావతి భూముల వ్యవహారంలో సిఐడి దగ్గర అనేక సాక్షాలు ఉన్నాయనీ అన్నారు. టీడీపీ పెద్దల గుప్పిట్లో బడుగులకు చెందిన అసైన్డ్ భూములు దాదాపు 932 ఎకరాలు చంద్రబాబు బృందం పేర జీపీఏ, సేల్‌డీడ్లు చేసుకుని 3,730.88 కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిన వైనం పచ్చ ముఠా అక్రమాలు తెలుస్తున్నాయనీ అన్నారు. మాజీ మంత్రి, నారాయణ విద్యాసంస్థల అధినేత నారాయణ సమీప బంధువుల పేరిట 140 ఎకరాలు, నారాయణ విద్యా సంస్థలు, రామకృష్ణ హౌసింగ్ ఉద్యోగుల ఖాతాలో 200 ఎకరాలు, టీడీపీ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీవీ వియ్యంకుడి పేరిట 40 ఎకరాలు, చంద్రబాబు బినామీలు, సన్నిహితులు, టీడీపీ నేతల పేరిట 540 ఎకరాలు, ఉన్నాయనీ వాటి విలువ మార్కెట్ రేటు ప్రకారం రూ.5,600 కోట్లు ఉంటుందని అన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో 2014 నాటికి ఎస్సీ, బీసీ రైతుల పేరిట ఉన్న అసైన్డ్ భూములు గత సర్కారు హయాంలో ఇతరుల పేరుతో సీఆర్‌డీఏ రికార్డుల్లో నమోదు చేసుకుని భారీ కుంభకోణానికి పాల్పడ్డారనీ,

రాజధాని నిర్మాణం తరువాత అమరావతిలో ఎకరా మార్కెట్ విలువ కనీసం రూ.4 కోట్లకు చేరుతుందని నాడు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబే ప్రకటించిన సంగతి గుర్తు చేసారు. టీడీపీ పెద్దలు హస్తగతం చేసుకున్న 932.72 ఎకరాల అసైన్డ్ భూముల మార్కెట్ విలువ రూ.3,730.88 కోట్లకు పైమాటేనని



జమ్మలమడక దుయ్యబట్టారు.

టీడీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు సమీప బంధువు పేరిట కూడా అసైన్డ్ భూములను కొల్లగొట్టారనీ, ఇన్ని పాపాలు చేసిన చంద్రబాబు బృందం నేడు నీతీ కబుర్లు చెప్పటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని, చంద్రబాబు, తన బ్యాచ్ పాపం పండే రోజు త్వరలోనే ఉందని జమ్మలమడక సృష్టం చేసారు.




## ఆంధ్రప్రదేశ్ శ్రీశయన సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో ఉన్నటువంటి శ్రీశయన సంక్షేమ సంఘం సభ్యులు ఈరోజు పాండురంగపురంలో స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న నివాసంలో సమావేశమై 2023 సంవత్సరానికి వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌతు శిరీష మాట్లాడుతూ శ్రీశయన సంక్షేమానికి ఏ కార్యక్రమం కైనా తను కట్టుబడి ఉంటానని , పార్టీలకతీతంగా ఏ శ్రీశైలంలో కైనా ఇబ్బంది కలిగితే ఆదుకోవటానికి సిద్ధంగా ఉంటానని తెలియజేశారు అదేవిధంగా ఏపీ స్టేట్ అధ్యక్షులు లోడ అప్పారావు మాట్లాడుతూ శ్రీశయనులు లందరూ సంఘటితమై విద్యా వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుతూ సంఘం కోసం కష్టపడాలని సంఘ అభివృద్ధి కోసం పాటుపడాలని సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి చింతనిప్పుల రాజేంద్ర ,విశాఖ జిల్లా అధ్యక్షులు పూతి చంద్రభూషణరావు ,శ్రీకాకుళం జిల్లా శ్రీశైలం జనరల్ సెక్రెటరీ బంటుపల్లి రాజశేఖర్, జెసిఐ ప్రెసిడెంట్ మండల హరికృష్ణ ప్రసాద్, సీనియర్ నాయకులు కోల శ్రీరాములు మరియు మూడు జిల్లాల శ్రీశయన సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఇఎన్‌సిపిఎస్ క్యాంపస్‌లో సంక్రాంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం విఎస్‌పి ఇఎన్‌సిఎస్ క్యాంపస్ (సిరిపురం) నందు సంక్రాంతి పండుగ వేడుకలను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అలాగే భోగి, సంక్రాంతి, కనుమ పండుగుల విశిష్టత గురించి మన పల్లెల్లో ఈ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు, ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజ్ కుమార్, కో-ఆర్డినేటర్లు జి. వాణి మరియు ఉషా, ప్రిన్సిపాల్ అనిత, ఏఓ సులోచన, వైస్ ప్రిన్సిపాల్ లు రమ్య, బి.స్వప్న మరియు టీచర్ లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈనెల 14న శ్రీ రంగనాథ గోదాదేవి కల్యాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక రింగ్ రోడ్డులోనున్న శ్రీ సీతారామ దేవస్థానంలో ఈనెల 14న భోగి పండుగ రోజున శ్రీరంగనాథ గోదాదేవి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ ట్రస్ట్ చైర్మన్ కోడూరు త్రినాథ్ తెలిపారు. ధనుర్మాస సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని పురప్రజలు జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కేఎస్ఎన్ సుబ్రహ్మణ్య శర్మ, బీ దాక్షాయిని, భూలక్ష్మి మహేష్ రాధాకృష్ణ జోగేశ్వరరావు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరంలో 'బ్రహ్మముడి' సీరియల్ తారాగణం సంక్రాంతి సందడి



**రాజమహేంద్రవరం:** సంక్రాంతి సంబరాలలో సందడి తెలుగింటి పండుగ సంక్రాంతి. లోగిళ్లలో ఆడపిల్లలు వేసే ముగ్గులు... వాటిపై అందంగా అలంకరించబడిన గొబ్బిళ్లు... హరిదాసుల కీర్తనలు... కుర్రకారును రంజిపజేసే కోడిపందాలు, గాలిపటాలు... ఎన్నో, ఎన్నెన్నో విశిష్టతలు. సంప్రదాయ వైభవానికి ప్రతీకలన్నట్లుగా ప్రతి ఇంటా సంబరాలు జరుగుతుంటాయి. ఆధునికత పేరిట ఆశలు అంతరిక్షంలో ఉన్నా, మనవైన మూలాలను గుర్తుచేసే సంక్రాంతి వస్తుందంటే సంబరాలు పండుగకు ముందుగానే ప్రారంభమైపోతుంటాయి. అచ్చ తెలుగు పల్లెల్లో కనిపించే ఈ పండుగ వైభవాన్ని సిటీజనులకు రుచి చూపడానికి స్టార్ మా ఇప్పుడు సంక్రాంతి ఫెస్టివల్‌ను రాజమండ్రిలో నిర్వహించింది. గురువారం ఉదయం రాజమండ్రిలోని సుబ్రమణ్య మైదాన్‌లో నిర్వహించిన ఈ వేడుకలలో త్వరలో స్టార్‌మా లో ప్రసారం కానున్న 'బ్రహ్మముడి' సీరియల్ తారాగణం సందడి చేసింది.రాజమహేంద్ర వరం వాసులతో పూర్తిగా మమేకమైన 'బ్రహ్మముడి' తారాగణం, వారితో కలిసి రంగవల్లులు వేశారు. గాలి పటాలను ఎగురవేయడమే కాదు, పండుగకు ముందుగానే సంక్రాంతి లక్ష్మి శోభను నగరానికి తీసుకువచ్చారు.బిగ్‌బాస్, కోయిలమ్మ ఫేమ్ మానస్, దీపిక రంగరాజు ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ సీరియల్‌లో బిగ్‌బాస్ ఫేమ్ హమీదా కూడా ఓ కీలకపాత్రలో నటిస్తుంది. ఈ సీరియల్ జనవరి24వ తేదీ నుంచి ప్రతి రోజా 7.30 గంటలకు సోమవారం నుంచి శనివారం వరకూ ప్రసారం కానుంది.సంపన్నులైన దుగ్గిరాల కుటుంబానికి ముగ్గురు వారసులు. పెద్దవాడు రాజ్యవర్ధన్. తాను చేసే పని ఏదైనా సరే ఓ స్టేటస్ ఉండటం మాత్రమే కాదు, పర్ఫెక్ట్‌గా చేయాలని కోరుకుంటాడు. కానీ అతనికి తాను చేసుకునే అమ్మాయి మంచి ముత్యం లాంటిది కావాలనేది కోరిక. రెండోవాడు రాహుల్. ప్లేబాయ్ . మూడోవాడు కళ్యాణ్. కవితాలోకంలో విహరిస్తుంటాడు. ఈ కుటుంబానికి తన కూతుళ్లను కోడళ్లుగా చేయాలని తలిచే ఓ మధ్యతరగతి తల్లి ప్రయత్నాలు, ఆ క్రమంలో చోటు చేసుకునే సంఘటనల సమాహారం 'బ్రహ్మముడి'. ఉత్కంఠత రేపే కథనం, భావోద్వేగాలను తట్టి లేపే సంభాషణలతో ఈ సీరియల్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.జనవరి24వ తేదీ నుంచి ప్రతి రోజా 7.30 గంటలకు సోమవారం నుంచి శనివారం వరకూ ప్రసారం కానుంది.

# 296 జీఓ లబ్ధిదారులకు తక్షణమే రిజిస్ట్రేషన్ కల్పించాలి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** గత ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ స్థలాల్లో స్థిరపడిన పేదలు, మధ్య తరగతి వర్గాలకు లబ్ధి చేకూర్చాలని భావించి 296 జీఓను విడుదల చేశారు. ఈ జీఓ ప్రకారం నగర పరిధిలో సుమారు 60 నుంచి 70 వేల కుటుంబాలకు, ప్రభుత్వ భూములకు, క్రమబద్ధీకరించి పట్టాలను ఉచితంగా జారీ చేశారు. 296 జీఓ ప్రకారం భూముల క్రమబద్ధీకరణతో పాటు ఇళ్లను రెండేళ్లలో రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు. అయితే ఇప్పటివరకు పట్టాలు పొందిన లబ్ధిదారులకు ఇప్పటి వరకు ఎలాంటి రిజిస్ట్రేషన్ హక్కు కల్పించలేదు. దీంతో గతంలో జరిగిన డీఆర్‌సీ సమావేశంలో సైతం ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. అయినా ఫలితం శూన్యం. తూర్పు నియోజకవర్గం ఆరిలోవ ప్రాంతం అంబేద్కర్ కోలనీకి చెందిన గాడి లక్ష్మి అనే లబ్ధిదారికి రిజిస్ట్రేషన్ హక్కు కల్పించాలని గౌరవ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో 296 జీఓను లబ్ధిదారులందరికీ నాలుగు వారాల్లో రిజిస్ట్రేషన్ కల్పించాలని కోర్టు తీర్పు జారీ చేసింది. ఈ తీర్పును తమరు పిటీషనర్‌తో పాటు నగర పరిధిలో ఉన్న 296 జీఓ లబ్ధిదారులందరికీ తక్షణమే రిజిస్ట్రేషన్ చేసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాల్సిందిగా వినతిపత్రాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ విశ్వనాథ్‌కు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు గురువారం అందజేశారు. ఆయనతో పాటు 12వ వార్డు ఇన్‌ఛార్జ్ ఒమ్మి అప్పలరాజు, విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడుమూరి గోవింద్, 12వ వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, 10వ వార్డు అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, 13వ వార్డు అధ్యక్షుడు పోత్రకొండ ధర్మారావు, విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ ఏడువాక సన్యాసిరావు, 15వ వార్డు అధ్యక్షుడు బుగత సత్యనారాయణ తో పాటు పాల్గొన్నారు.

# ఏయూలో ఘనంగా వివేకానంద జయంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో స్వామి వికేకానంద జయంతిని నిర్వహించారు. గురువారం ఉదయం ఏయూ పరిపాలనా భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో వివేకానంద చిత్రపటానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ మేధస్సు నిజమైన సంపదని, జ్ఞానం అనంతమైన గౌరవాన్ని, గుర్తింపును ఇస్తుందని వివేకానందుని జీవితం తెలియజేస్తుందన్నారు. ప్రపంచ దేశాలలో యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, పాలక మండలి సభ్యులు పి. ఏసుపాదం, దూరవిద్య సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, డీన్‌లు ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఆచార్య రాజమాణిక్యం, ఆచార్య సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, విదేశీయులు తదితరులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488